APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 24-11-2024 | సంపుటి : 15 | సంచిక : 139 | పేజీలు : 12 | వెల : 5/-



కాంగ్రెస్‌లో కుట్ర కోణం ? 2లో



**విలేకరులు కావలెను!**

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరాటంకంగా వెలువడుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణవ్యాప్తంగా విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

# ముందుంది మొసళ్ల పండుగ!

- మహారాష్ట్ర బీజేపీ ప్రభంజనం ముఖ్యమంత్రి రేవంత్‌కు శాపం
- రేవంత్ ఎన్నికల ప్రచారం చేసిన చోట కాంగ్రెస్ ఓటమి
- తెలంగాణా పాలన పట్ల మహారాష్ట్ర ప్రజల విముఖత
- తెలంగాణలో అంశాల ప్రభావం మహారాష్ట్ర ఎన్నికల్లో..
- రేవంత్ టార్గెట్‌గా విమర్శలు.. గడ్డు పరిస్థితి ఖాయం?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మహారాష్ట్రలో బీజేపీ ప్రభంజనాన్ని సృష్టించింది. ఇండియా కూటమి ఎంత ప్రయత్నం చేసినప్పటికీ ఎన్డీఏ కూటమికి ప్రజలు తమ మద్దతును తెలిపారు. దీంతో బీజేపీ మహారాష్ట్రలో మంచిజోష్‌లో ఉంది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయంగా ఆసక్తికర చర్చకు కారణమయ్యాయి.

**రేవంత్ ప్రచారం చేసిన చోట కాంగ్రెస్ ఓటమి**

కాంగ్రెస్ పార్టీ విజయం కోసం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేసినప్పటికీ రేవంత్ ప్రచారం చేసినచోట కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో...



## మహారాష్ట్ర దెబ్బకు తెలంగాణలో ఏదైనా జరగవచ్చు



- కాంగ్రెస్ పార్టీ ఐరన్ లెగ్ పార్టీ అని రుజువు అయింది : బండి సంజయ్
- కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు స్టార్ట్ అవుతాయని బాంబ్!

2లో

# రేవంత్‌కు గుణపాఠం చెబుతాం!



## సీఎంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ ఫైర్

- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలులో కలసి పరామర్శ
- రేవంత్ రెడ్డి చేస్తున్నతప్పులకు పాపం పండే రోజు దగ్గరలో ఉంది.

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఫార్మా బాధిత రైతులను నాలుగు రోజుల పాటు జైలులో పెట్టవచ్చని, కాని సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెబుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలులో ములాఖత్ లో కలిసి కేటీఆర్ పరామర్శించారు. కేటీఆర్ వెంట పట్నం నరేందర్ రెడ్డి భార్య శృతి, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిలు ఉన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జైలులో నరేందర్ రెడ్డి ధైర్యంగా ఉన్నారని, నా కోసం కాదని మా కొడంగల్ రైతుల పక్షాన కొట్లాడాలని మమ్మల్ని కోరడం జరిగిందని తెలిపారు. బడుగు రైతుల భూములను గుంజుకుంటున్నారని వారికి అండగా నిలబడాలని, జైలు పాలైన రైతు కుటుంబాల కోసం కొట్లాడాలని నరేందర్ రెడ్డి తమను కోరినట్లుగా చెప్పారు. రైతుల తరుపున పోరాటం కొనసాగించాలని చెప్పిన నరేందర్ రెడ్డి తన మాటలతో మాకు ఉత్సహాన్ని అందించాడన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులో నరేందర్ రెడ్డి జైలులో పాలయ్యాడన్నారు. సొంత నియోజకవర్గమైతే రేవంత్ రెడ్డి ఏమి రారాజు కాదని, నీలాంటి నియంతలు ఎందరో పోయారన్నారు మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఇంటికి అడ్డంగా గోడ కట్టి సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు చేసిన అవమానంతోనే అతను ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. కొడంగల్ నుంచి కొండారెడ్డి పల్లి దాకా శిశుపాలుని మాదిరిగా రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పులను ప్రజలు లెక్క గడుతున్నారని, పాపం పండే రోజు దగ్గరలో ఉందన్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజీల పేరిట దౌర్జన్యాలు, పేద గిరిజన, రైతుల కుటుంబాలపై అర్ధరాత్రి బందిపోట్ల మాదిరిగా వందల మంది పోలీసులతో దాడి చేయించడం, సాయిరెడ్డి, గురువారెడ్డి లాంటి వారిపై ఒత్తిడి తెచ్చి ఆత్మహత్య చేసుకునేలా చేస్తున్న రేవంత్ రెడ్డి దుర్మార్గాలకు గుణపాఠం

మిగతా 2వ పేజీలో...



## ఫార్మాసిటీ కాదు. ఇండస్ట్రియల్ కారిడార్!

- ఎమ్మెల్యేగా కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత
- లగచర్ల ఘటనపై ప్రతిపక్షాల ప్రతినిధుల బృందంతో సీఎం రేవంత్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కొడంగల్ నియోజకవర్గంలోఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే పారిశ్రామిక కారిడార్ ప్రధాన లక్ష్యమన్నారు. పారిశ్రామిక కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంచుతామన్నారు. కాగా, కొడంగల్

మిగతా 2వ పేజీలో...

# మహారాష్ట్రలో సీఎం కుర్చీ ఎవరిదో?

## చెప్పకనే చెప్పిన దృశ్యం



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త:**
మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాల్లో మహాయుతి కూటమి 236 స్థానాలు గెలుచుకుంది. గతంలో మహారాష్ట్రలో ఏ కూటమి కూడా ఇంత భారీ స్థాయిలో మెజారిటీ దక్కించుకోలేదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇక ప్రతిపక్ష కూటమి అయిన మహా వికాస్ అఘాడి కేవలం 48 స్థానాలకే పరిమితమైంది. అందులో ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీకి 20 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ మరో 15 స్థానాలు, శరద్ పవార్ నేతృత్వంలోని 10 స్థానాల్లో విజయం సాధించాయి. ఇతర మిత్ పక్ష పార్టీలు మరో 3 స్థానాలు గెలుచుకున్నాయి. మహాయుతి కూటమి గెలుచుకున్న 233 స్థానాల్లో ఒక్క బీజేపికే 133 స్థానాలొచ్చాయి. మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన 145 సంఖ్యకు ఇది కొద్దిగానే తక్కువ. పైగా పోటీ చేసిన 149 స్థానాల్లో 133 మంది అభ్యర్థులు గెలవడం బీజేపి సక్సెస్ రేటును అమాంతం పెంచేసింది. మహాయుతి కూటమిలో మిగిలిన రెండు పార్టీల్లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు 57 స్థానాలు, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి 41 స్థానాలు వచ్చాయి. 2019 ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి బీజేపి మరో 28 స్థానాలు ఎక్కువే గెల్చుకుంది. 6 నెలల క్రితం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 48 లోక్ సభ స్థానాలకుగాను బీజేపి కేవలం 17 స్థానాల్లోనే విజయం సాధించింది. ఆ లోక్ సభ ఎన్నికల్లో తమ ప్రతిపక్ష కూటమైన మహా వికాస్ అఘాడి కంటే వెనుకబడి రెండో స్థానంతోనే సరిపెట్టుకుంది. కానీ తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బీజేపి బలం అమాంతం పెరిగిపోయింది. దీంతో అత్యధిక స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీకే సీఎం సీటు కూడా దక్కనుంది. మహారాష్ట్ర మాజీ సీఎం నేత దేవేంద్ర ఫడ్నవిస్ మరోసారి సీఎం రేసులో ముందంజలో ఉన్నారు. మహాయుతి కూటమి నేతలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్ సీఎం ఏక్‌నాథ్ షిండే అధికారిక నివాసానికి చేరుకున్నారు. ఏక్ నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్ భేటీ కూటమికి చెందిన ఇతర ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎం ఏక్ నాథ్ షిండె, డిప్యూటీ సీఎం దేవేంద్ర

మిగతా 2వ పేజీలో...



## అనధికార స్టిక్కర్లు పెట్టుకుని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- అనధికారవ్యక్తులు స్టిక్కర్ కలిగి ఉంటే ఎంవీ యాక్ట్ కింద చర్యలు
- రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించిన వైనం

2లో



## ప్రజాపాలన ఉత్సవాలను విజయవంతం చేయండి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

2లో



## వ్యక్తి దారుణ హత్య!

ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ధారూర్ మండల పరిధిలోని కుమ్మర్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు వివరాలు వెల్లడించారు.

2లో



## జార్ఖండ్‌లో ఫలించిన భట్టి వ్యూహం

- జార్ఖండ్ లో ఇండియా కూటమి ఘన విజయం
- మేనిఫెస్టో, ప్రచార వ్యూహం.. అన్నింటా భట్టి మార్క్
- వయనాడ్ ప్రియాంక గాంధీ చారిత్రక విజయం
- రాహుల్, ప్రియాంక నాయకత్వం పై మరింత విశ్వాసం
- ప్రియాంక గాంధీ గెలుపు పట్ల మహమ్మద్ జావేద్ హర్షం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి:**
జార్ఖండ్ శాసనసభ ఎన్నికలకు ప్రకటన వెలువడ్డమే త-రువాయి అఖిల భార్ కాంగ్రెస్ కమిటీ.. పార్టీకి విధేయుడుగా ముద్ర పడ్డ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు బాధ్యతలు అప్పిగించింది. ఏఐసీసీ ఇంఛార్జిగా, స్టార్ క్యాంపెనర్ గా భట్టి విక్రమార్క జార్ఖండ్ లో కూటమి గెలుపుకు తిరుగులేని వ్యూహాలు రచించారు. కూటమి పార్టీలతో సీట్ల సర్దు బాటునుంచి మేనిఫెస్టో రూపకల్పన వరకూ అన్నింటా తానై వ్యవహరించారు. కూటమి పార్టీల మధ్య సయోధ్యను కుదర్చడంలోనూ, ఉమ్మడి

మిగతా 2వ పేజీలో...



# దౌర్జన్యంగా రోడ్డు కబ్జా !

- కాలనీవాసులకు రైతులకు ఇబ్బందులు
- లింగాపూర్ శివారు 137 సర్వేనెంబర్ పక్కన రోడ్డు ఆక్రమణ

2లో

గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులకు అటువైపు వ్యవసాయ భూములు ఉన్న రైతులకు ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కబ్జా చేసి రైతులకు కాలనివాసులకు చుట్టూ నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది.

నీలగిరి వార్త

ఆదివారం
24- 11- 2024

# మహారాష్ట్ర దెబ్బకు తెలంగాణలో ఏదైనా జరగవచ్చు

- **కాంగ్రెస్ పార్టీ ఐరన్ లెగ్ పార్టీ అని రుజువు అయింది : బండి సంజయ్**
- **కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు స్టార్ట్ అవుతాయని బాంబ్!**



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మహారాష్ట్ర దెబ్బకు తెలంగాణ ప్రభుత్వంలో ఏదైనా జరుగవచ్చు అంటూ బాంబ్ పేల్చారు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్. మహారాష్ట్ర లో ఎన్డీయే కూటమి విజయదుంధుభి మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఐరన్ లెగ్ పార్టీ అని రుజువు అయ్యిందని పేర్కొన్నారు. బిజేపి ఒంటరిగా 125 స్థానాలు గెలవబోతుందని యూపి లో ఏడు స్థానాలలో ముందంజలో ఉందని వెల్లడించారు. ఎన్ని అబద్దాల ప్రచారం చేసిన ఎన్డీయే కూటమి నే మహారాష్ట్ర ప్రజలు నమ్మారని వివరించారు. మహారాష్ట్ర ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణ లో ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. తెలంగాణ లో యుద్ధం ప్రారంభం అయ్యిందని తెలిపారు. ఫలితాలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు స్టార్ట్ అవుతాయని బాంబ్ పేల్చారు. ప్రభుత్వం కూలాలని మేము అనుకోవడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులలో ప్రభుత్వం పై అసంతృప్తి ఉందన్నారు. కులగణన వివరాలు పెన్సిల్ తో నింపుతున్నారు. వాటిని మార్చే అవకాశం ఉందని ఆరోపనలు చేశారు. కులగణనలో భయపెట్టి సర్వే చేస్తున్నారని వివరించారు.

# అనధికార స్టిక్కర్లు పెట్టుకుని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- **అనధికారవ్యక్తులు స్టిక్కర్ కలిగి ఉంటే ఎంవీ యాక్ట్ కింద చర్యలు**
- **రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించిన వైనం**




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
అనధికారి స్టిక్కర్లు పెట్టుకొని వాహనాలు నడిపితే తెలంగాణ ట్రాఫిక్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు. ఎవరైనా ఎమ్మెల్యే ఆన్ డ్యూటీతో ఉన్నటువంటి స్టిక్కర్లు ఉంటే వాటిపై ఎంవీ ఆక్ట్ ప్రకారం ఇకపై కేసులు నమోదు చేయనున్నారు. తమ వాహనాలపై ఆన్ గవర్నమెంట్ డ్యూటీ, ఎమ్మెల్యే అని అనధికారిక స్టిక్కర్లు ఉంటే క్రిమినల్ కేసులు తప్పవు అని అంటున్నారు ట్రాఫిక్ పోలీసులు. ఈ స్టిక్కర్లను పెట్టుకొని ట్రాఫిక్ పాటుగా ఇతర కార్యాలకు పాల్పడుతున్నారని గుర్తించిన అధికారులు వీటిపై ఫోకస్ పెట్టారు. ఎవరైనా ఎమ్మెల్యే ఆన్ డ్యూటీతో ఉన్నటువంటి స్టిక్కర్లు ఉంటే వాటిపై ఎంవీ ఆక్ట్ ప్రకారం ఇకపై కేసులు నమోదు చేయనున్నారు. అనధికారిక స్టిక్కర్లు పెట్టుకొని వాహనాలు నడిపితే ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయనున్నారు.

**ఇకపై కేసుల నమోదు**
ఆన్ డ్యూటీ ప్రజా ప్రతినిధుల వాహనాలంటూ స్టిక్కర్లు సైరన్లు అమర్చుకున్న కార్లు ఇతర వాహనాల య-జమానులపై క్రిమినల్ కేసులను పోలీసులు నమోదు చేయనున్నారు. గతంలో కొంతమంది వాహన యజమానులు ప్రభుత్వ ఉద్యోగులకు కార్లను అద్దెకు పెట్టి ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని స్టిక్కర్లు అతికించారు. ప్రస్తుతం వారికి అద్దె ఇవ్వకపోయినా ఇప్పటికీ అదే స్టిక్కర్ వినియోగిస్తూ కార్లను నడుపుతున్నారు. కారుపై ఫ్రభుత్వం గవర్నమెంట్ ఆన్ డ్యూటీ కొనసాగించి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ఉల్లంఘన కిందకు వస్తుందని ట్రాఫిక్ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోని సంతోష్ నగర్ పరిధిలో ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఓ ఖరీదైనటువంటి కారును టాపిక్ పోలీసులు తనిఖీలు చేశారు. కారు లోపల సైరన్ కూడా ఉంది. కారులో ఎమ్మెల్యే గాని ఆయన కుటుంబం సభ్యులు కానీ ఎవరూ లేరు. దీంతో పోలీసులు విచారించగా వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారుగా తేలింది. ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించి దుర్వినియోగం చేయడం, అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఉండడంతో వాహన యజమానిపై కేసు నమోదు చేశారు. ఇకనుంచి వాహనాలపై అనధికారిత వ్యక్తులు స్టిక్కర్ కలిగి ఉంటే ఎంవీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఉన్నత అధికారులు చెబుతున్నారు.

# ముందుంది మొసళ్ల పండుగ!

మొదటిపేజీ తరువాయి..
గెలవకపోవడం తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. తెలంగాణ నుంచి మహారాష్ట్ర ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ డబ్బులు కూడా పంపిందని ప్రత్యర్థి పార్టీలు విమర్శలు చేసిన విషయం తెలిసిందే . తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలైంది.

**తెలంగాణా పాలన పట్ల మహారాష్ట్ర ప్రజల విముఖత**
ఈ పరాజయం తెలంగాణలో కాంగ్రెస్ పాలన పట్ల ఇతర రాష్ట్రాల ప్రజల వైఖరికి అద్దం పడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోనూ, కర్ణాటకలోనూ కాంగ్రెస్ పాలన పట్ల విముఖత వ్యక్తం చేసిన మహారాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు. మహారాష్ట్రలో ఐదు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన గారడీని ప్రజలు నమ్మలేకపోయారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసాలను గుర్తించే గుణపాఠం చెప్పారని హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

**తెలంగాణలో అంశాల ప్రభావం మహారాష్ట్ర ఎన్నికల్లో!**
తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్న మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయడం లేదని, ఇక మహారాష్ట్రలో 3000 ఇస్తామని చెప్పడంతో మహిళలు ఆ విషయాన్ని నమ్మలేదని భావిస్తున్నారు. తెలంగాణలో రైతు భరోసాను ఎగ్గొట్టటం, ఆసరా విషయంలో మోసం చేయడం, రైతు రుణమాఫీ విషయంలోనూ ఇప్పటికీ అందరూ రైతులకు రుణమాఫీ చెయ్యకపోవడం వంటి అనేక అంశాలు మహారాష్ట్రలో తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీష్ రావు వంటి నేతలు భావిస్తున్నారు.

**రేవంత్‌కు గడ్డు పరిస్థితి ఎదురు కావటం ఖాయం**
ఇక సాక్షాత్తు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి ప్రచారం చేసిన చోట కూడా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలు కావడం తో తెలంగాణ రాష్ట్రంలోనూ ముందు ముందు రేవంత్ రెడ్డికి గడ్డు పరిస్థితి ఎదురవు-తుందని టార్గెట్ చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు కూడా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని తాజా ఎన్నికల ఫలితాలు నేపథ్యంలో పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రేవంత్‌కు గుణపాఠం చెబుతాం!

మొదటిపేజీ తరువాయి..
చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. జైలులో ఉన్న 30మంది పేద గిరిజన కుటుంబాలకు కేసీఆర్ అండగా ఉన్నారని, తప్పకుండా న్యాయం ధర్మం గెలుస్తుందని, కోర్టుల్లో న్యాయ పోరాటం కొనసాగిస్తా మన్నారు.

## ఫార్మాసిటీ కాదు. ఇండస్ట్రియల్ కారిడార్!

మొదటిపేజీ తరువాయి..
నియోజకవర్గంలోని లగచర్ల ఘటనపై సీపీఐ,సీపీఎం, ఎంసీపీఐ(యు), ఆర్ఎస్‌పి, సిపిఐ (ఎంఎల్-లిబరేషన్) తదితర పార్టీల నాయకుల బృందం సీఎం రేవంత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొడంగల్ నియోజక వర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలను వివరించారు. కొడంగల్ లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని గుర్తు చేశారు. తన సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయడం తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదన్నారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమన్నారు. భూసేకరణ విషయంలో పరిహారం పెంచే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు,సీపీఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి తదితర నాయకులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్‌లో కుట్ర వెనుక కోణం ఏమిటి?

- **దిగజారుతున్న జర్నలిజం**
- **సోషల్ మీడియా సాక్షిగా ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి పై సొంతవారే సెటైర్లు..**
- **శాంతి భద్రతలకు విఘాతం కానుందా?.**





**నీలగిరివార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**
ఇద్దరు ఎమ్మెల్యేల నడుమ తలెత్తిన మనస్పర్థలు కారణంగా గ్రూప్ రాజకీయాలకు కేంద్రమైయ్యాయి ఆ రెండు నియోజకవర్గాలు. పెద్దపల్లి పార్లమెంటరీలోని మంచిర్యాల, చెన్నూరు నియోజకవర్గాల్లో నలుగురు, ఐదుగురు వ్యక్తులు జర్నలిజం ముసుగులో దిగజారిన విలువలపై పైచేయి సాధించినట్లు కనబడుతోంది. మంచిర్యాల శ్యాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు శ్యాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిల నడుమ గత కొంతకాలం నుండి దూరం పెరుగుతూ వస్తోంది. అందుకు అద్దం పడుతోంది రెండు రోజుల క్రితం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమం. నియోజకవర్గ ఎమ్మెల్యే పిఎస్ఆర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిల శ్రీధర్ బాబు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేరు లేకపోవడంతో మొదటి గడ్డం అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు సామాజిక మాధ్యమం వేదికగా ఇది ఏమిటి అంటూ ప్రశ్నిస్తూ పీఎస్ఆర్ పై సందేశాలను పోస్ట్ చేసారు. కొందరు జర్నలిజం ముసుగులో అతి ఉత్సహం ప్రదర్శిస్తూ తమ స్వార్థం కోసం అభిమానం పేరుతో అక్షరాలకు పనిబెట్టి ప్రతీకార చర్యలకు పాలుపడుతూ పనికిమాలిన సందేశాలను వార్తల కోసం పలువురు జర్నలిస్టులకు పంపి ఎమ్మెల్యేల నడుమ మంట పెట్టె పనులకు శ్రీకారం చుట్టారు. ఆధిపత్యం కోసమేనా అంటూ పిఎస్ఆర్ పై వార్త ప్రకటనల రూపంలో ప్రవాహం కొనసాగుతోంది. కార్యక్రమం ముగిసి మంత్రులు తమ గమ్య స్థలానికి చేరుకునే లోపే పెద్దపల్లి పార్లమెంటరీకి చెందిన పెద్ద సామాజిక మాధ్యమ సమూహంలో ఏకంగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు పై పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్నట్లు ఉంది మంత్రి గారి పురాణం అంటూ సొంత గూటి వారే అవమానకరమైన వీడియో సందేశాలను ప్రచారం చేశారు. వెంటనే మంత్రి శ్రీధర్ బాబు అయిన సోదరుడు దుద్దిల శ్రీను బాబుల అభిమానులు వీడియో పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**బలిపీఠం పై అధికారులు..**
ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఆహ్వానం లేకపోవడం ముమ్మాటికీ జిల్లా అధికార యంత్రాంగం తప్పిదంగా చెప్పుకోవడం జిల్లా వ్యాప్తంగా కనిపిస్తుంది. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రామగుండం పర్యటనకు వచ్చిన నేపథ్యంలో చెన్నూరు నియోజికవర్గానికి రాకపోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. అందుకు ప్రధాన కారణంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురేఖ ఫోటోలు ఫ్లెక్సీల లో లేకపోవడం ఉమ్మడి జిల్లా కోడై కూసింది. తర్వాత జరిగిన ఒకటి రెండు కార్యక్రమాలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురేఖ నేరుగా ఎమ్మెల్యే వివేక్, వినోద్, ఎంపీ వంశీకృష్ణలకు ఫోన్ చేసిన తరుణంలో ఎమ్మెల్యే వినోద్ వ్యక్తిగత సహాయకుడు మాట్లాడటం మిగిలిన వారు స్పందించనట్లు తెలుస్తోంది. ఈ విషయం పై ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణలు మాట్లాడితే ఇంకొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలను ఆహ్వానించకపోవడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. నెలలు గడవకముందే ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేల నడుమ మంట పెట్టింది ముమ్మాటికీ మంత్రి పదవి అంటూ అందుకు సోదర భావంతో ఉండే ఒకే కుటుంబం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఒకరిపై మరొకరు తీవ్రంగా చేసుకుంటున్న విమర్శలు చివరకు మంత్రుల వరకు చేరాయి. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో చోటుచేసుకుంటున్న సంఘటనల పై దృష్టి పెట్టకపోతే బలిపీఠం మీద ఉన్న అధికారుల తదనంతరం శాంతి భద్రతలే పెను సవాళ్ళను ఎదురుకోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# దౌర్జన్యంగా రోడ్డు కబ్జా !

- **కాలనీవాసులకు రైతులకు ఇబ్బందులు**
- **లింగాపూర్ శివారు 137 సర్వేనెంబర్ పక్కన రోడ్డు ఆక్రమణ**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి - నీలగిరివార్త:**
గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులకు అటువైపు వ్యవసాయ భూములు ఉన్న రైతులకు ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కబ్జా చేసి రైతులకు కాలనివాసులకు చుట్టూ నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులోగల 137,138 సర్వే నంబర్లలో ఆనుకొని ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కొందరు వ్యక్తులు ఆక్రమించి పెన్సింగ్ చేసి చుట్టూ సిమెంటు స్తంభాలు పాతి ఇనుప కంచను ఇటీవల ఏర్పాటు చేశారు. లింగాపూర్ గ్రామానికి చెందిన పుదీనా నర్సారెడ్డి తో పాటు మరికొంతమంది గత నెల 26న దౌర్జన్యంగా రోడ్డును అక్రమించి ఫెన్సింగ్ చేశారు. దీని ప్రక్కనే ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 137,138 భూ యజమానులు ఈ మేరకు కామారెడ్డి తహసిల్దార్ కు దేవునిపల్లి పోలీసులకు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దౌర్జన్యంగా తమ వెంచర్ పక్కనే ఉన్న రోడ్డును ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. కబ్జా చేసిన రోడ్డులోని ప్రతిరోజు మధ్యాహ్నం సాయంత్రం పూట అసాంఘిక కార్యక్రమాలు మద్యం సేవిస్తూ నానా హంగామా సృష్టించడంతో పక్కనే ఉన్న ఇండ్లవారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగిన మైకంలో ఇష్టమొచ్చినట్లు బూతు మాటలు మాట్లాడుతూ హంగామా చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా రోజు ఇదే తతంగం కొనసాగుతుంది. అటువైపు వెళ్లే రైతులకు కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డును ఆక్రమించడంతో పాటు అల్లరి మూకలుగా ఏర్పడి మద్యం సేవిస్తూ అడ్డగా మార్చుకొని ఇష్టానుసారంగా వ్యవహరించడంతో పాటు రోడ్డుపైనే కుర్చీలు వేసుకొని దర్జాగా కూర్చొని మద్యం సేవించడం తో కాలనీవాసులు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. సుమారుగా కిలోమీటర్ రోడ్డును ఆక్రమించి ఇరువైపులా రాకపోకలకు సాగించకుండా రాళ్ళను అడ్డంగా వేసి ఇనుప కంచ ను ఏర్పాటు చేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోపాటు అటువైపు వెళ్లే ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. వీరిపై రెవెన్యూ పోలీస్ మున్సిపల్ శాఖల అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోక పోకపోవడంతొ కాలనీవాసులకు అధికారులు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. యధావిధిగా రోడ్డు ఉండే విధంగా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**గతంలో కూడా ఈ ప్రాంతంలో ఆకతాయిలా ఆగడాలు**
లింగాపూర్ గ్రామ శివారులోని సర్వే137,138,139 లోగల 7 ఎకరాల 15 గంటలకు ఫెన్సింగ్ చేసే సమయంలో ఇదే గ్రామానికి చెందిన కొంతమంది అడ్డుకోవడంతో భూ య-జమానులు జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ల్యాండ్ సర్వే అధికారులు వచ్చి సర్వే నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య ఈ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం క్రితం ఈ ఘర్షణ చోటుచేసుకుంది. భూ యజమానులకు సర్వ హక్కులు ఉన్నప్పటికీ లింగాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది ఆకతాయిలు ఈ ప్రాంతంలో తమ భూమి ఉందని ఎలాంటి ఆధారాలు లేకుండా వచ్చి గొడవలకు దిగడంతో జిల్లా యంత్రాంగం సర్వే నిర్వహించి ఆకతాయిలది ఎలాంటి భూములు లేవని అధికారులు నిర్ధారించారు. అప్పటినుండి భూ యజమానులు ఆ భూమిలోనే ఉంటూ ఆధీనంలో ఉంచుకున్నారు. మళ్లీ గత నెల 26న పుదీనా నర్సారెడ్డి తో పాటు మరికొంతమంది వచ్చి ఈ సర్వే నెంబర్ పక్కనే ఉన్న రోడ్డుని దర్జాగా కబ్జా చేసి తమకు ఈ ప్రాంతంలో భూములు ఉన్నాయంటూ లేనిపోని హంగామా సృష్టిస్తున్నారు. దీనిపై ఇప్పటికే అధికార యంత్రం ఆధారాలతో భూ య-జమానుల హక్కు పత్రాలను పరిశీలించారు. కామారెడ్డి నిజాంసాగర్ ప్రధాన రహదారి పక్కన ఉండడంతో ఈ భూమికి డిమాండ్ ఉంది. లేనిపోని ఆరోపణలు సృష్టిస్తు ఇబ్బందులు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఈ భూమి వివాధాన్ని పరిష్కరించాలని పలువు-రు కోరుతున్నారు.

# జార్ఖండ్‌లో ఫలించిన భట్టి వ్యూహం

మొదటిపేజీ తరువాయి..
ప్రచారంలోనూ ఉప ముఖ్యమంత్రి తనదైన శైలిలో ముందుకు దూసుకుపోయారని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమమ్మద్ జావేద్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలను ఎంపిక చేయడంలోనూ, వారి విజయం కోసం కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విస్తృతంగా కృషి చేశారు. ఏడు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక నాయకత్వం, కేడర్, సోషల్ మీడియాకు సూచించారు. ప్రతి గడపకు గ్యారంటీలను చేర్చేలా కేడర్ ను ముందుకు ఉరికించారని జావేద్ తెలిపారు. అదివాసుల రాష్ట్రంగా పేరొందిన జార్ఖండ్ సంపదను అదానీ, అంబానీ వంటి క్రోని కేపిటలిస్టులకు దోచి పెట్టేలా బీజేపీ వ్యవహరిస్తోందనే వాదనను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి.. వారిని మెప్పించారు. ప్రజలందరికీ సమాన హక్కులు కావాలంటే రాజ్యంగ పరిరక్షణ చేయాలని.. అందుకు కాంగ్రెస్ కూటమికి ఓట్లేయాలని భట్టి విక్రమార్క చెప్పిన వాదనను అక్కడి ప్రజలు ఏకకంఠంతో అంగీకరించారని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని జావేద్ అన్నారు.

**ప్రియాంక గాంధీ గెలుపు.. దేశ రాజకీయలకు మలుపు**
కేరళ వయనాడ్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో విజయం సాధించిన ప్రియాంక గాంధీది చారిత్రక విజయం అమహ్మద్ జావేద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం పట్ల ప్రజాస్వామ్య వాదులు, రాజ్యాంగ, లౌకికశక్తుఉ హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే ఒక్క గాంధీ - నెహ్రూ వారసత్వంతోనే సాధ్యం అవుతుంది అని భావించిన ఎంతో విద్యా వంతులు కల్గిన కేరళ ప్రజలు ప్రియాంక గాంధీ ని గెలిపించారని అన్నారు. ప్రియాంక గాంధీ మొట్ట మొదటి సారిగా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలవడం పట్ల వయనాడ్ ప్రజలకు గాంధీ కుటుంబం పట్ల ఉన్న



అభిమానానికి నిలువెత్తు నిదర్శనం అని ధీమా వ్యక్తం చేశారు. ఝూర?ండ్ లోనూ ఇండియా కూటమి విజయం లో ముఖ్య పాత్ర వహించిన వారిలో మన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉండటం ఎంతో ఆనందనీయమని అన్నారు. జార్ఖండ్ రాజకీయాల్లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి భట్టి వేసే వ్యూహాలు ముగింపు పలికినట్లు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చే జార్ఖండ్ ప్రజల తీర్పు, ఈసారి భట్టి అమలు చేసిన వ్యూహాల వల్ల మార్పు చెంధారనేది స్పష్టం అవుతోంది అని అన్నారు.

## మహారాష్ట్రలో సీఎం కుర్చీ ఎవరిదో?

మొదటిపేజీ తరువాయి..
ఫడ్నవిస్ ఇద్దరూ హంగూ ఆర్భాటంతో కూడిన పెద్ద కుర్చీల్లో కూర్చున్నారు. మరో డిప్యూటీ సీఎం అజిత్ పవార్, కేంద్ర మంత్రి రాందాస్ అథ్వాలె మిగతా నేతల కోసం ఏర్పాటు చేసిన సాధారణ కుర్చీల్లో కూర్చున్నారు. నేతల్లో ఎవరికీ ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఈ సీటింగ్ అరేంజ్మెంట్ తోనే తెల్సిపోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యం. ఎక్కువ స్థానాలు గెలుచుకున్న బీజేపికి, ఏక్‌నాథ్ షిండే కు మొదటి రెండు ప్రాధాన్యతలు దక్కాయని, 41 స్థానాలు గెలుచుకున్న అజిత్ పవార్ వర్గానికి మూడో ప్రాధాన్యత మాత్రమే దక్కిందని ఈ సీటింగ్ అరేంజ్మెంట్ చెప్పకనే చెబుతోందని నెటిజెన్స్ కామెంట్ చేస్తున్నారు.



Printec, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdulapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం
24 -11-2024




## దర్తి అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ అభియాన్ చెంచు గిరిజన ప్రజలకు గ్రామసభ



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం లోని నల్లగుంట్ల, చిలక చర్ల చెంచు గిరిజన గ్రామాలలో సర్పంచి ఉత్తలూరి. చిన్న మల్లయ్య అధ్యక్షతన శనివారం డి.టి డబ్ల్యు. ఓ. జగన్నాధ రావు ఆదేశాల మేరకు, షేక్. లాల అహ్మద్, టెక్నికల్ అసిస్టెంట్, ఐటిడిఏ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో దర్తి అబ జన జాతీయ గ్రామ ఉత్కార్ అభియాన్ కార్యక్రమంపై చెంచు గిరిజన ప్రజలకు గ్రామసభ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్. లాల అహ్మద్ టెక్నికల్ అసిస్టెంట్, ఐటీడీఏ ఎం.జీ.ఎన్.ఆర్. ఈ.జీ.ఎస్. మాట్లాడుతూ 17 సంబంధిత మంత్రిత్వ శాఖల సమన్వయముతో 25 రకాల కార్యచరణాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గృహ విద్యుత్ తీకరణ, జాతీయ ఆరోగ్య మిషన్, ఎఫ్ ఆర్ ఎ పట్టాల గల వారికి స్థిరమైన వ్యవసాయానికి ప్రోత్సహించడం, ఆదివాసి అతిథి గృహాలు, ఆదివాసి గ్రామ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణము, ఎఫ్ ఆర్ ఏ కేంద్రాల ను నిర్మించడం, జాతీయ సికిల్ సెల్ మిష మిషనావ్యా ది పై అవగాహన కల్పించడం, అంగనవాడి సేవలు, ప్రధానమంత్రిమత్స్య సంపద యోజన జలజీవన్ మిషన్ ,ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన,హాస్టల్ ఏర్పాటు,టెలికం సాంకేతికఅభివృద్ధి నిధి,నైపుణ్య ఇప్పుడే లే భారత్ మిషన్ మొదలగు వాటిపై చెంచు ప్రజలకు అవగాహన కల్పించడంజరిగిందన్నారు.అదేవిధంగా రేపటినుండిఇంటింటి సర్వే నిర్వహించిచెంచుల యొక్క అవసరాలను గుర్తించి,ఈ పథకము ద్వారా చెంచుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున సింగ్, ప్రధానోపాధ్యాయులు యు. కనకయ్య,సుధాకర్, రవీంద్ర, వెలుగు సిసి మోహన్ రావు, డి టి డబ్ల్యూ ఆఫీస్ ఐటి. వెంకటరమణ. చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 23.

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం , దోర్నాల సుందర కాలనీలో లోని బెస్త బజారుకు చెందిన మీనిగ నాగేశ్వరరావు అనారోగ్యంతో బ్రెయిన్ స్ట్రోక్ తో గత నెలలో మరణించారు. పేదరికంలో ఉండి పుట్టెడు దుఃఖముతో ఉన్న ఆ కుటుంబానికి ఆసరాగా అంత్యక్రియలకు నిమిత్తం 10 వేల రూపాయలను అందజేశారు. ఏ అవసరం వచ్చినా నేను ఉన్నానంటూ ఆ కుటుంబానికి ఆరోజు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు బియ్యము నిత్యవసర సరుకులు సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి సభ్యులతో కలిసి రామాంజమ్మకు శనివారం అందజేశారు. పిల్లల చదువు గురించి ఆరా తీశారు. పిల్లల చదువులకు ఏ అవసరమైన నా దృష్టికి తీసుకొని వస్తే తాను సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ తరపున తప్పకుండా సహకరిస్తానని తెలియజేశారు. ప్రతి నెల అవసరమయ్యే నిత్యవసర సరుకులు తానే అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దగ్గుల శివ కృష్ణారెడ్డి, ఇబ్రహీం, రహీం, రాజు, అనిల్,గాలయ్య. తదితరులు.

## కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కార్యాలయాన్ని ఆకస్మిక అతనికి చేసిన ఐటీడీఏ పీ. ఓ.



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 23.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల లోని కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కార్యాలయాన్ని, శ్రీశైల ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కె.వెంకట శివప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. గిరిజన గోదాములను, తనిఖీ చేశారు,గోదాముల పరిశుభ్రంగా ఉంచాలని, సరుకును ఎప్పటికప్పుడు పాఠశాలకు తరలించాలని, సరుకును స్టాక్ పెట్టుకోవద్దని ఆదేశించారు, జిసిసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలు చేశారు. జిసిసి, మేనేజర్ (దోర్నాల) కు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ లాల అహ్మద్, ఐటీడీఏ సిబ్బంది, జిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ అభివృద్ధి వల్లనే మహారాష్ట్రలో బిజెపి గెలుపు

### మండల బిజెపి అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 23.



మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచార ప్రభంజనం సృష్టించింది. పెద్ద దోర్నాల బిజెపి మండల అధ్యక్షుడు సురవరం. గండి వీరారెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిందనిఅన్నారు, మహారాష్ట్రలో బిజెపిని ఏకపక్షంగా గెలిపించిన మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి భారీ విజయానికి కారణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కుశుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర బిజెపి విజయం కోసం ప్రచారం చేసిన ఆ అసెంబ్లీ స్థానాలలో విజయ ఢంక మోగి %శీ% చిన ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అత్యంత వైభవముగా సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 23.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లోని సత్య సాయి బాబా దేవాలయంలో సత్య సాయి బాబా సేవ సమితి జిల్లా అధ్యక్షులు తంగిరాల. రామిరెడ్డి, దోర్నాల సమితి కన్వీనర్ గజవల్లి. బాల చంద్రశేఖర్, జిల్లా మెడికల్ కోఆర్డినేటర్ గాలి. రమణారెడ్డి, మరియు సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవముగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్ద దోర్నాల ఎస్సై. వెలగా. మహేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెలగ. మహేష్ మాట్లాడుతూ సత్య%శీ%, ధర్మం, శాంతి,ప్రేమ, అహింస, అనే ఐదు అంశాలనుప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సత్య సాయి బాబా సామాజిక సేవ, సత్య దివ్య సందేశాలు ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందాయి అనుటకు దక్షిణ భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుట్టపర్తి అను గ్రామంలో జన్మించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా, నేటి తరములో లక్షణాది మంది ప్రజల అన్ని కష్టాలలో ఓదార్పు నిచ్చే అత్యంత ఆప్తుడు సత్యసాయి భగవాన్ అన్నారు. నిరుపేదలకు దుప్పట్లు బహుకరించడం. అభినందనీయ మన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సత్య సాయి సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలిపారు. సత్య సాయి బాబా సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తంగిరాల. రామిరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారందరికీ అపన్న హస్తం అం దించే వారన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ లేదా శ్రీ సాయిబాబా సేవ సంస్థల ద్వారా నిర్వహించబడే ఎంతటి బృహత్తర సేవా కార్యక్రమాలైనా సరే, వెనుక ఉన్న ఏకైక లక్ష్యము, స్వయం పరివర్తన అన్నారు.



సత్యం. ధర్మం. శాంతి . ప్రేమ. అహింస. అను ఐదు ప్రధాన మానవత విలువలపై ,ఆదర్శవంతమైన సమాజమును నిర్మించుటకు వ్యక్తిగత ప్రవర్తన అత్యంత ముఖ్యమని అన్నారు. ఆశ్రమంలో దీపావళి, క్రిస్టమస్, రంజాను,బుద్ధ పౌర్ణమి, చేనియుల నూతన సంవత్సర వేడుకలు అన్ని పర్వదినాలు ఒకే ప్రత్యేకత తో అంగరంగ వైభవముగా సత్య సాయి బాబా నిర్వహిస్తారు అని అన్నారు. నేను నీ మతమును, దైవాన్ని మార్చటానికి రాలేదు. అని బాబాచెప్పారన్నారు.ఒక హిందువు, మంచి హిందువుగా, ఒక ముస్లిం మంచి ముస్లిం గా, ఒక క్రిస్టియన్ మంచి క్రిస్టియన్ గా మారాల అన్నదే నా అభిమతం అని బాబా చెప్పారని వివరించారు.

ఉన్నది ఒకటే కులం- అది ప్రేమ మతం. ఉన్నది ఒకటే కులం- అది మానవ కులం. ఉన్నది ఒకటే భాష - అది హృదయ బాషా అని సత్య సాయి బాబా చెప్పారని అన్నారు. దోర్నాల సత్యసాయి సేవా సమితి సంస్థ ద్వారా నిరుపేదలకు, దుప్పట్లు, సుమారు100మందికి, బట్టలు, వృద్ధులకు చీరలు,



అన్నదాన కార్యక్రమాలు, నిరుపేదలకు నిత్యవసర వస్తువులు తదితర వస్తువులను గతములోఇప్పుడు కూడా పంపిణీ చేశాము అన్నారు.ప్రభుత్వం ఉన్నత పాఠశాల, ప్రైవేట్ స్కూల్స్, కాలేజీ లలో చదువుతున్న, విద్యార్థిని విద్యార్థులకు వ్యాచ్ రచన పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లాస్థాయి, మండల స్థాయి, స్కూల్ స్థాయి లలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు దోర్నాల ఎస్ఐ వి,మహేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్, బహుమతులను పంపిణీ చేశామన్నారు. సాయంత్రము దోర్నాల పట్నంలోని పురవీధులలో డప్పులతో, తాళమేలాలతో , బాన సంచాలు కాల్చుకుంటూ అంగరంగ వైభవంగా, గ్రామోత్సవము జరిగింది.భజన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దోర్నాల సత్యసాయి సేవా సంస్థ సభ్యులు మొగిలి. గుప్తా,మొగిలి. కిషోర్, అన్న. రంగా రావు, సలువాది. ఈశ్వరయ్య,అమ్మనబోయిన. వెంకటయ్య, గురుమూర్తి, కంచర్ల. చెన్నయ్య గౌడ్,శ్రీనివాసులు,మహిళా సభ్యులు మాజీ. ఎంపీటీసీ. మొగిలి. మహాలక్ష్మమ్మ, మహిళలు,పురుషులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ రుద్ర స్మశాన వాటిక భూమి పరిరక్షణ కమిటీ సమావేశం



ఎమ్మిగనూరు నీలి గిరి వార్త (23 నవంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలోని వాల్మీకి సంక్షేమ భవన్ స్థల ఆవరణలో ఎమ్మిగనూరు వడ్డెర సంఘం తాలూకా గౌరవ అధ్యక్షులు విలేఖరి బజారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ కుల సంఘాల నాయకులు స్మశాన వాటిక భూమి సరిహద్దుల్లో తమ స్వంత భూమిని కలిగి ఉండి ప్రక్కనే ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కూడా కొంత కబ్జా చేసిన ఆక్రమణదారుల పై తగిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్య ధోరణి ఫేక్ డాక్యుమెంట్లతో స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి షెడ్స్ వేసుకున్న వారి పట్ల చర్యలు తీసుకునే విషయంలో నెలలు గడుస్తున్నాతగిన న్యాయ సలహా తీసుకుంటున్నామంటూ కాలయాపన చేస్తున్న అధికారులపై వివిధ కుల సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి ఇలాగే కొనసాగితే వీరిపై అధికారులకు ఫిర్యాదు చేయడమే గాక వారిపై లోకాయుక్త న్యాయస్థానంలో కూడా ఫిర్యాదు చేద్దామని ఆయాసంఘాల నాయకులందరూ ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేశారు.

## గ్రాండ్ క్రిస్టమస్ గోడ పత్రికల ఆవిష్కరణ



పెద్దదోర్నాల నీలగిరి వార్త నవంబర్ 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల పరిధిలో గల జీసస్ హీలింగ్ టెంపుల్ నందు గ్రాండ్ క్రిస్మస్ గోడ పత్రికలను పాస్టర్స్ యూనియన్ కమిటీ నాయకులు శనివారం ఆవిష్కరించారు.డిసెంబర్ నెల 5వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు ఆర్ సీఎం చర్చ్ గ్రౌండ్ నందు దోర్నాల మండల క్రిస్టియన్ ఇ వాంజలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించుట జరిగిందని పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పూర్ణ కంటి జేమ్సతెలియజేయడం జరిగింది. గ్రాండ్ క్రిస్మస్ కి ముఖ్య వర్తమానికులుగా గుడివాడ పట్టణము నుండి ది వార్ ఆఫ్ కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, దైవజనులు కిరణ్ పాల్ విచ్చేయుచున్నారు. దోర్నాల మండల మరియు పరిసర గ్రామాలలో ఉన్న ప్రజలందరినీ గ్రాండ్ క్రిస్మస్ కి ప్రేమపూర్వకముగా ఆహ్వానిస్తున్నాము. పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పూర్ణకంటి. జేమ్స్ తెలిపారు. పాస్టర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎలకపాటి. ఇశ్రాయేలు,ఉపాధ్యక్షులు, బుట్టి పాల్ స్పర్జన్, సెక్రటరీ సింగ ఏసన్న, ట్రెజరర్ ఎలకపాటి. ప్రేమన్న, జాయింట్ సెక్రెటరీ ఎలకపాటి రంజిత్ రాజు, రికార్డు రైటర్ దుండి డేవిడ్ రాజు, దేవుని దాసులు పాస్టర్ బుట్టి అగస్టీన్, సింగ ఏసుదానం, ఎం అశోక్, ఎం చంద్రశేఖర్, బి సుబ్బయ్య, యూనియన్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



## గ్రంధాలయ ఆకస్మిక తనిఖీ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 23.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, శాఖ గ్రంధాలయం, పెద్ద దోర్నాల గ్రంధాలయమును ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు.ఆదిలక్ష్మి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023, 2024 సంవత్సరం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించా మన్నారు. రికార్డులన్నీ బాగున్నాయని సంతృప్తి వ్యక్త పరచడం జరిగింది. మెంబర్షిఫ్, లీడర్శఫ్, గ్రంధాలయ చెస్ కోసం ప్రయత్నించవలనని, గ్రంథ పాలకుడు దొండపాటి. వెంకటసుబ్బారెడ్డికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## వర్గీకరణను వెంటనే అమలు చేయాలి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ రోజు ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో శ్రీ విద్యాంజలి కాలేజీ లో మాదిగ విద్యార్థుల తో సమావేశం నిర్వహించడం జరిగింది.

ఎం ఎస్ ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జి కందికంటి జగన్ మాదిగ ఆధ్వర్యంలో జరగగా ఈ సమావేశానకి ముఖ్య అతిథిగ ఎం ఎస్ ఎఫ్ స్టేట్ సెక్రటరీ / ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ, నాని భానుప్రసాద్ మాదిగలు మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుమందకృష్ణ మాదిగ అన్న మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు పోరాటాలు చేయడం జరుగుతుంది కానీ సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తారీకు నాడుఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ లో ఉన్న 59 కులాలకు ఏబిసిడి వర్గీకరణ చేస్తాం కొత్త పాత ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తాం ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి విద్య,ఉద్యోగ,సాంఘిక సంక్షేమ రంగాలలోమాదిగ మాది ఉపకులాల విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది డిసెంబర్ 5 న షాద్ నగర్ పట్టణ కేంద్రం లో పద్మ శాలి భవన్ లో జరిగే మాదిగ విద్యార్థుల ధర్మ యుద్ధ మహాసభ ను నిర్వహిస్తున్నాం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ రాబోతున్నారు.కావున నియోజకవర్గ పరిధిలో ఉన్న ఉన్న ప్రతి మాదిగ విద్యార్థి, విద్యార్థులు వచ్చి ఈ యొక్క మహాసభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. .ఈ కార్యక్రమంలో మాదిగ ఉపకులాల విద్యార్థులు పాల్గొనాలి అన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను మాదిగ, పాల్గొన్నారు.సమావేశంలో కాలేజీ విద్యార్థులు రంజిత్,జస్వంత్,శివ చరణ్, అనిల్,పృద్వి, దివ్య, అంజలి, సింధు, మానస, మీనా తదితరులు పాల్గొన్నారు..

# బోనస్‌తో రైతుల కళ్ళల్లో చెప్పలేని ఆనందం

- ఇచ్చిన మాట ప్రకారం ప్రతి క్వింటాకు 500 బోనస్ రావడంతో ప్రజా ప్రభుత్వాన్ని అభినందిస్తున్న రైతులు
- రైతుబంధు కంటే మూడంతలు బోనస్ నగదు ప్రజా ప్రభుత్వం పై ప్రశంసలు..
- సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాల్లో జమ కావడంతో ప్రజా ప్రభుత్వాన్ని అభినందిస్తున్న రైతులు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ మాట్లాడుతూ రైతులు పండించిన సన్న రకం వరి పంటకు గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారము రైతు పండించిన పంటకు మద్దతు ధరతో పాటు అదనంగా ప్రతి క్వింటాకు ఇస్తున్నటువంటి బోనస్ రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కాగా రైతులయొక్క సెల్ ఫోన్ లో టింగ్.. టింగ్.. అంటూ వస్తున్నటువంటి మెసేజ్ చూసుకుంటున్న రైతుల కళ్ళల్లో చూస్తున్న ఆనందం వెలకట్టలేని ఆనందమని అన్నారు రైతు బంధు కంటే మూడింతలు బోనస్ రూపంలో సహాయము అందడంతో ప్రజా ప్రభుత్వాన్ని లోకమంతా అభినందిస్తుందని అన్నారు ఇకనైనా ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు ప్రజా ప్రభుత్వం పై నిందలు మోపే బదులు రైతుల ఖాతాలో జమవుతున్న బోనస్ చూసి ఇకనైనా కళ్ళు తెరుచుకొని నిజాలు మాట్లాడాలని అన్నారు 9 సంవత్సరాలు పరిపాలన చేసిన బి ఆర్ఎస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయిన తరువాత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ వారి కుటుంబ సభ్యులు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకొని వందల ఎకరాలలో ఫామ్ హౌస్ లు కట్టుకొని ప్రజా ధనాన్ని వృధా చేశారని అన్నారు బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులు చెల్లించుకుంటూ రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందించుకుంటూ ఇచ్చిన హామీలన్నిటిని ప్రజా ప్రభుత్వం నెరవేర్చబోతుందని తెలిపారు ఇకనైనా బిఆర్ఎస్ బిజెపి నాయకులు ప్రజాప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చెప్పకుండా ప్రజల అవసరాల కోసం అవసరమైనటువంటి మంచి పనులకై సలహాలు సూచన ఇచ్చినట్లయితే మరింతగా ప్రజలకు సేవలు అందించవచ్చు అని అన్నారు రైతులు నిరుద్యోగులు మహిళలు లోకమంతా ప్రజా ప్రభుత్వాన్ని అభినందిస్తుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శించడం వారి విజ్ఞతకే అని తెలిపారు.

# ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన బొడ్డు బిక్షపతి గౌడ్



హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):
రంగారెడ్డి జిల్లా కోర్టులో శనివారం రంగా రెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో లీగల్ సెల్ న్యాయవాదుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేసి వాయినాడు లో నాలుగు లక్షల పది వేల భారీ మెజారిటీ తో గెలుపొందడంతో శుభాకాంక్షలు తెలుపుతూ ఆమెను అభినందిచడం జరిగింది. నేడు ఉదయం11.00 గంటలకు గాంధీ భవన్ లో వ్యాసరచన పోటీ ల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్, గార్ల చేతుల మీదుగా నిర్వహించడం జరుగుతుంది. కావున అధిక సంఖ్యలో లీగల్ సెల్ న్యాయవాదులు హాజరు కాగలరని కోరారు.ఈ సమావేశంలో లో రంగా రెడ్డి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ లు ఈసారపు సైదులు, ఎడ్ల భారత్ రెడ్డి, పగుడాల సిద్దేశ్వర్, అదనపు కన్వీనర్లు పనిదాపు ఉమాదేవి, పాలకుర్ల సుధా, కళారు అశోక్, అవనిగంటి నాగిరెడ్డి, గొరిగే పవన్ కుమార్ గౌడ్, అందూరి శ్రీనివాస్ యాదవ్, పటేటి వెంకట్రాములు, సైదిరెడ్డి, విఘ్నేశ్వర్,బొమ్మ కంటి మేఘన ,మొదలుగు లీగల్ సెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య..!



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ధారూర్ మండల పరిధిలోని కుమ్మర్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధారూర్ మండలం, కుమ్మరిపల్లి బాజ్యానాయక్ తండా గ్రామానికి చెందిన వర్త్య పండరి (34) హైదరాబాద్ లింగంపల్లి రైల్వే స్టేషన్ పార్కింగ్ సబ్ కాంట్రాక్టర్ గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం 11:40 గంటలకు తన భార్య దివ్యకు ఫోన్ చేసి ఇంటికి వెళ్తున్నానని చెప్పాడు. మధ్యాహ్నం 2:20 గంటలకు దివ్య భర్తకు ఫోన్ చేయగా ఇంటికి వచ్చాను మల్లి ఫోన్ చేస్తానని ఫోన్ కట్ చేశాడు. సాయంత్రం 7 గంటల సమయంలో ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆ సమయంలోనే దివ్య తోటి కోడలు అయినా అనూషకు బయటకు వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లిన పండరి తిరిగి రాలేదు. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో గ్రామశివారులో కుమ్మరిపల్లి చెరువు అలుగు వైపు వాకింక్ కు వెళ్లిన కొందరు యువకులకు ర్తకపు మడుగులో ఉన్న పండరి మృతదేహం కనిపించింది. ఎవరో దారుణంగా హత్యా చేసినట్లు గుర్తించిన వారు మృతుడి సోదరుడు వర్త్య శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పండరి కుటుంబ సభ్యులు రక్తపు మడుగులో ఉన్న మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. మృతుడి భార్య వర్త్య దివ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ధారూర్ పోలీసులు, వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# మెదక్‌కు నర్సింగ్ కళాశాల మంజూరు

మెదక్ నియోజక వర్గానికి నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు
రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలి
మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: నవంబర్ 24:

మెదక్ నియోజక వర్గానికి 26 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాలను మంజూరు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత పదేండ్లలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెదక్ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. మెడికల్ కళాశాల విషయంలో ఆనాటి ప్రభుత్వం కొబ్బరికాయలు కొట్టి మమా అనిపించుకు న్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 26 నియోజక వర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను మంజూరు చేయడం జరిగిందని,అందులో మెదక్ నియోజక వర్గం కు 1 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిం దని ఆయన పేర్కొన్నారు.రోడ్డుప్రమాదాలను అరిక ట్టాలి. మెదక్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమా దాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఆయన పట్టణంలోని పిల్లికొట్టాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులతో మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని పేర్కొన్నారు.

# చరవాణి పోయిందా ఇలా చేయండి: జిల్లా ఎస్పిడి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: నవంబర్ 24:



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.జిల్లా సి సి టి ఎన్ ఎస్ రైటర్లకు,ఈ అప్లికేషన్ కి సంబందించిన సిబ్బందికి సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్యూప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అప్లికేషన్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సి ఈ ఐ ఆర్.గురించి వివరిస్తూ ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు అట్టి మొబైల్ ఫోన్ పట్టుకోవాడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని ఏదైనా సమాచారం తెలుసుకో వాలన్నా నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసు కోవాలన్నా,మొబైల్ ఫోన్ పైనే ఆదారపడుతున్నామని ఇంతటి ప్రాదాన్యం సంతరించు కున్న చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టం అని పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ సి ఈ ఐ ఆర్(సెంట్రల్ ఎక్యూప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అనే అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా వాటిని ఈ అప్లికేషన్ ద్వారా మొత్తం పట్టుకుని బాదితులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్యూప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)ఎలా పనిచేస్తుంది.
సి ఈ ఐ ఆర్. (సెంట్రల్ ఎక్యుప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్లో సమాచారం నమోదు చేస్తే పోయిన మొబైల్ ఫోన్ త్వరగా దొరకడానికి అవకాశం ఉంటుందని అన్నారు.అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఇఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీ ఆర్బీ సి.ఐ.మధు సూదన్ గౌడ్,ఐటి కోర్ టీం సబ్యులు విజయ్,సయీద్ పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బీసీ ఐక్యవేదిక వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
మియాపూర్, ఎస్సార్ ఎస్టేట్స్ ఎదురుగా, సినీ టౌన్ థియేటర్ లేన్, వీడియో కాలనీలో యలమంచిలి ఉదయ్కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ మేడికోవర్ హాస్పిటల్స్ కలిపి మెగా మెడికల్ క్యాంపు ఉచితంగా ఆదివారం ఒకటవ తేదీ డిసెంబర్ 24న ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడును. ఈ సందర్భంగా భేరి రామ చందర్ యాదవ్ మాట్లాడుతూ యలమంచిలి చారిట బుల్ ట్రస్ట్ మరియు మేడికోవర్ హాస్పిటల్స్ నిర్వహి స్తున్న ఈ మంచి కార్యక్రమానికి ప్రజలందరూ తరలి వచ్చి తమ ఆరోగ్యాలను పరీక్ష చేసుకోవాల్సిందిగా తదనుగుణంగా మీ ఆరోగ్యాలను కాపాడుకోవలసిం దిగా కోరారు. 1.12.2024 డిసెంబర్ యలమంచిలి ఉదయ్ కిరణ్ ఫౌండర్ చైర్మన్ ఆఫ్ యలమంచిలి ఉదయ్ కిరణ్ చారిటీ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి ఆరోగ్యమే మహాభాగ్యం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమానికి బీసీ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మెగా క్యాంప్ సభ్యులు మియాపూర్ చుట్టుపక్కల ప్రాంతం ప్రజలందరూ కూడా మెగా హెల్త్ క్యాంప్ లో పాల్గొని తమ ఆరోగ్యం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అందరు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సేవలు ఈసీజీ, టు డి ఏకో, బీపీ చెక్, ఆర్ పి ఎస్ షుగర్ పరీక్షలు, బిఎంఐ



ఎత్తు మరియు బరువు, కంటి పరీక్ష, కార్డియాలజిస్ట్ డాక్టర్ కన్సోలేషన్,, శిశు వైద్యుల కన్సోలేషన్ పిల్లల కోసం, గైకాలజిస్ట్ కన్సిలేషన్ మహిళల కోసం, జనరల్ ఫిజీషియన్ కన్సిలేషన్ అందరికీ, ఆర్థోపెటిక్ కన్సోలేషన్, క్యాంపులో నందు మేము అందిస్తున్న సదుపాయాలు అవసరమైన వారికి ఉచిత మందులు ఇవ్వబడును. స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో మెగా మెడికల్ క్యాంప్ తేదీ డిసెంబర్ ఒకటి ఆదివారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వేదిక మీడియా కాలనీ ఆపోజిట్ ఎస్ ఆర్ స్టేట్స్ సినీ టౌన్ థియేటర్ మియాపూర్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8 88 5 6 4 4 5 6 9, 8 8 9 77 7 5 7 3 0 పేద మధ్యతరగతి కుటుంబీకులు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరుతున్నాము.
యలమంచి ఉదయ్ కిరణ్ ఫౌండర్ చైర్మన్ ఆఫ్ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ మియాపూర్ 108 డివిజన్ శేరిలింగంపల్లి

# టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ అసోసియేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన హయత్ నగర్ సిఐ పల్స నాగరాజ్ గౌడ్





హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):
రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్ పేట పురపాలక సంఘం కేంద్రంలోని కోహెడ రోడ్డులో రైస్ మిల్ సమీపంలో పద్మ నివాస్ అపార్ట్మెంట్‌లో విఎస్వి గ్లోబల్ సర్వీసెస్ అధినేత కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ అసోసియేట్ కార్యాలయాన్ని హయత్ నగర్ ఠాణా హౌస్ అధికారి పల్స నాగరాజు గౌడ్, ముఖ్య అతిథిగా హాజరై టాటా ఏ ఐ ఏ సీనియర్ ఏజెన్సీ డైరెక్టర్ భరణి యారాడ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. పెద్ద అంబర్ పేట పరిసర ప్రాంతాల వాసులకు అతి చేరువలో ఉండే విధంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అబినందనీమని అన్నారు. ఈ సందర్భంగా కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత వాసులకు ఇన్సూరెన్స్ మీద అవగాహన కల్పించి,కుటుంబాలకు భద్రత కల్పిస్తూ, ఉపాది అవకాశాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా ఏ ఐ ఏ అధికారులు జితేంద్ర ఫణి కుమార్,శ్యామ్ రావు, శ్రీధర్ మల్యాల, వెంకటేశ్వర్లు, బిజినెస్ అసోసియేట్ లీడర్స్, అడ్వైసర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా దాట్ల సుధాకర్ నియామకం



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్తా ప్రతినిధి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ మాదిగ ఎల్కతుర్తి గ్రామానికి చెందిన దాట్ల సుధాకర్ ను మండల కన్వీనర్ గా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దాట్ల సుధాకర్ మాట్లాడుతూ మండల కన్వీనర్ గా నా నియామకానికి సహకరించినటువంటి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమేర బాలస్వామిమాదిగ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సాతురి వెంకన్న మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు మండలంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఎటువంటి కార్యచరణ ఇచ్చిన ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక ఉద్యమాల్లో ప్రజల తరపున పోరాటాలు చేస్తాను అని తెలిపారు.

# మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బేగరి వెంకటేష్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ ఒకటో తేదీన లక్షలాది మంది మాలలతో జరిగే మాలల సింహ గర్జన సభకు వికారాబాద్ జిల్లా నుండి వేలాదిమంది తరలిరావాలని తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ (బాలన్న ) పిలుపునిచ్చారు.. శనివారం నాడు వికారాబాద్ మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని మాల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం తాండూర్ పట్టణ కేంద్రంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్.. సీనియర్ నాయకులు అనంత రాములు.. ఆర్ రాములు.. పటేల్ కిష్టయ్య.. కృష్ణ కుమార్.. ప్రశాంత్ కుమార్. హనుమంతు రత్నం ఎల్ శ్రీనివాస్ అంజి వసంత్ కుమార్ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వికారాబాద్ జిల్లాలోని పరిగి వికారాబాద్ కొడంగల్ తాండూర్ నియోజకవర్గాల నుండి మాలలు మాల ఉద్యోగులను అధిక సంఖ్యలో వచ్చే విధంగా మండలాల వారిగా గ్రామాల వారిగా కమిటీలు ఏర్పాటు చేసి హైదరాబాదులో జరిగే మాల ల సింహ గర్జనకు పెద్ద ఎత్తున హాజరయ్యే విధంగా చూడాలని బాలకిషన్ పిలుపునిచ్చారు... అనంతరం తాండూరు పట్టణంలో తాండూరు నియోజకవర్గం మాల సంఘాల నాయకులు పటేల్ కిష్టయ్య..

# కాలాన్ని ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఎంఐఎం అధినేత అసరుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో వికారాబాద్ పట్టణంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంఐఎం పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు.శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని 32వ వార్డు శివరాం నగర్ మహావీర్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో కలిసి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబినాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది కాలనీ వాసులు ముందుకు వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో వికారాబాద్ పట్టణంలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. వచ్చేవారం శివ రెడ్డి పేటలో నిర్వహించబోయే ఉచిత వైద్య శిబిరానికి ఎంఐఎం ఎమ్మెల్యే హాజరుకానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్,మహమ్మద్ ఇమ్రాన్,షేక్ జాలిల్, శైబాజ్ ఖాన్, మహమ్మద్ రఫీ, లాయర్ రవీందర్, మహమ్మద్ మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఫెరోజ్,తదితరులు పాల్గొన్నారు.

## శాన్వి పిల్లల ఆసుపత్రి పాలిక్లినిక్

- చిన్నపిల్లలు, పెద్దలకు వైద్య సేవలు
- ఫోటో, రేడియంట్ వార్మర్ థెరపి
- టీకాలు, నైబులైజర్స్, డే కేర్
- అనుభవ వైద్య నిపుణులు మోముల సంపత్, మోముల సుశ్మ, మోముల శ్రవంతి




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శాన్వి చిల్డ్రన్ అండ్ జనరల్ ఆసుపత్రిని వికారాబాద్ పట్టణంలో ప్రాభించామని డాక్టర్ మోముల సంపత్ డాక్టర్ మోముల సుష్మ డాక్టర్ మోముల శ్రవంతి సంయుక్తంగా తెలిపారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో గల హనుమాన్ మందిర్ కు ఎదురుగా శాన్వి పిల్లల ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ సంపత్ డిఎన్ బి పీడియాట్రిక్స్, కన్సల్టెంట్ పీడియాట్రీసియన్, నియోనాటోలోజిస్ట్. మోముల సుష్మ ఎండి పీడియాట్రీసియన్ కన్సల్టెంట్ పీడియాట్రీసియన్, నియోనాటోలోజిస్ట్. డాక్టర్ మోముల శ్రవంతి బిఎఎంఎస్ ఆయుర్వేదిక్ ఫిజీసియన్.
ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వైద్యబృందంఅందుబాటులోఉంటారనిస్పష్టం చేశారు.
అందుబాటులో గల సేవలు : చిన్నపిల్లల వైద్య సేవలు, పెద్దల వైద్య సేవలు, ఫోటో థెరపీ, రేడియంట్ వార్మర్ థెరఫీ,
అన్ని రకాల టీకాలు ఇవ్వబడునని తెలిపారు. నైబులైజర్స్,హొమ్ కేర్, అన్ని రకముల రక్త పరీక్షలు చేయబడునని వివరించారు.
శాన్వి ఆసుపత్రి చిరునామా : ఆపోజిట్ హనుమాన్ మందిర్, బస్టాండ్ రోడ్, వికారాబాద్. ఇతర వివరాలకు సంప్రదించాల్సిన
ఫోన్ నంబర్ :94400 46264,ప్రతి బుధవారం ఉచితంగా చూడబడునని తెలిపారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబు పెట్ మండల పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో బహుశాలి అనుభవిజ్ఞుడు అలాంటి వ్యక్తి జన్మదిన జరుపుకోవడంలో ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలంలో ప్రజల ఆదరాభిమానాలు పొందలేకపోయిందని ఆయన పేర్కొన్నారు వచ్చే ఉప ఎన్నికల్లో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేద ప్రజలకు అండగా ఉండే నాయకుడని ఆయన జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవడాని ఎంతో ఆనందంగా భావిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మినపల్లి కాలం మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కావలి రాజు, చంద్రం, గోవర్దన్, సుధాకర్, సంతోష్ కుమార్, శేఖర్, ఇబ్రహీం, భాగయ్య, నాగేష్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రను కైవసం చేసుకున్న బిజెపి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మహారాష్ట్ర ఉప ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీని కైవసం చేసుకున్న శుభసందర్భంగా వికారాబాద్ జిల్లాలో ఘనంగా సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు. టపాసులు కాలుస్తూ స్వీట్లు పంచుకుంటూ ఎన్టీఆర్ చేరస్తు దగ్గర ఆనందంగా సంబరాలు చేసుకున్నారు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి మాట్లాడుతూ. మహారాష్ట్ర ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర పార్టీలు ఎన్నో ఎక్కువ గడలు వేసిన బిజెపి జెండాను కదిలించలేకపోయారని పేర్కొన్నారు బిజెపి మెజార్టీ సునామికి పట్టా లేకుండా ఇతర పార్టీలు కొట్టుకుపోయాయని డిపాజిట్లు కూడా రాకుండా అయ్యారని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో బీజేపీ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు ఇప్పటికే కాంగ్రెస్ పైన ప్రజలకు నమ్మకం పోయిందని వీఆర్ఎస్ చేసిన మోసాలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని పేర్కొన్నారు బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రతి రాష్ట్రంలో ప్రజలు ఫిదా అవుతున్నారని పేర్కొన్నారు తెలంగాణలో మోడీ పరిపాలన రావడం ఖాయమని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో. మా శారద హాస్పిటల్ ఎండి. డాక్టర్ రాజశేఖర్, రాజేందర్ రెడ్డి, సిహెచ్ రాములు, కృష్ణారెడ్డి, గోకుల సతీష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి లయన్స్ క్లబ్ చేయూత

### రూ 20 వేల రూపాయల ఆర్థిక సహాయం




శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

విద్యా లో రాణిస్తున్న 7 వ తరగతి చిన్నారుడు సాయికృష్ణ కి లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ చేయతనిందించి. ఫీజ్ కట్టలేక తో స్కూల్ వెళ్ళలేకపోయిన బాలుడి విషయం స్థానికంగా లయన్స్ క్లబ్ దృష్టికి రావడం తో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ బృందం సాయి కృష్ణ రూ 20 వేల చెక్కును అందచేయడం జరిగింది.
ఈ కార్యక్రమములో క్లబ్ అధ్యక్షుడు బసి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ ప్రవీణ్ రెడ్డి, బర్ల మల్లేష్ యాదవ్, గుర్రం భాస్కర్ , రవీందర్, విష్ణు, భగవాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్కుకు శంకుస్థాపన భూమి పూజ

అనంతగిరి పర్యావరణానికి హాని కలగకుండా అన్ని వసతులు ఈకో టూరిజం అభివృద్ధి చేస్తాం
అనంతగిరి భగవంతుని ప్రసాదం అందమైన ప్రదేశం అని పేర్కొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్







నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పర్యాటకులకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించేందుకు అనంతగిరి అర్బన్ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ నిర్మాణా నికి శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ క్వార్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అటవీశాఖ జోనల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీష్‌లతో కలిసి స్పీకర్ ప్రారంభించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ అనంతగిరి అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిది ద్దేందుకు 300 కోట్లతో ప్రణాళికలు రూపొందించడం జరుగు తుందన్నారు. దీనిలో భాగంగా 200 ఎకరాల్లో అనంతగిరి అర్బన్ పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలి పారు. పర్యాటక ప్రాంతాన్ని ఏర్పాటు చేయడంతో నిరుద్యోగ యువతతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వలు ఉండే విధంగా చెక్ డ్యాముల నిర్మాణాలు, మరమ్మత్తుల పనులు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంత అభివృద్ధితో పాటు వికారాబాద్ పరిసర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందతాయని అని అన్నారు. మూసి కాలుష్యానికి గురికాకుండా ఇక్కడి నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ , మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ముతాహార్ షరీఫ్ , పిల్లారం మైపాల్ రెడ్డి, జగ్గరి వెంకటరెడ్డి , కౌన్సిలర్లు, జైదు పల్లి మురళి , గోవర్ధన్ రెడ్డి , ఏ నాగేష్ , అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో నూతన విద్యార్థులకు స్వాగతం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టీయూహెచ్) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ లో నూతన విద్యార్థులకు ఘనంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "జెఎన్టీయూలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి నా హృదయ పూర్వక అభినందనలు. మీరు ఈ స్వాగత కార్యక్రమంలో వినూ త్నమైన టీజర్ల ప్రదర్శన ద్వారా అనేక ఆవిష్కరణలను పరిచయం చేయడం చూసి గర్వపడుతున్నాను. అలాగే, మీ రంగాల్లో అన్వేషణలు కొనసాగిస్తూ సమాజంలో పాతుకుపోయిన సమస్య లకు పరిష్కార మార్గాలను చూపేలా నూతన ఆవిష్కరణలు చేయండి" అని సూచించారు. విద్యార్థుల విజయాలు విశ్వ విద్యాలయం, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "విశ్వవిద్యాలయంలో ఉన్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అధునాతన ప్రయోగశాలలు, లైబ్రరీ, ఇండోర్ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్, బాస్కెట్‌బాల్ మరియు బ్యాడ్మింటన్ కోర్ట్ వంటి అన్ని వనరులు విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాయి. అయితే, ఈ వనరులను మరింత బాధ్యతగా ఉపయోగించుకోవడం ద్వారా రాబోయే తరాలకు కూడా అందుబాటులో ఉంచేలా ఆచరణచేయాలి" అని పేర్కొన్నారు.విద్యార్థులు తమ రంగాలలో వినూత్న ఆలోచనలు చేయాలని, విజ్ఞానాన్ని విస్తరించుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు.
క్యాంపస్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కజి వి . నరసింహారెడ్డి మాటలాడుతూ , "విద్యార్థులు క్రమశిక్షణతో మరియు స్నేహభావంతో ఉండాలి. మీ ఆలోచనలను ఆచార్యులతో పంచుకొని కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలి. మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ప్రాముఖ్యతగా తీసుకోవాలి.
పలు సంస్కృతీ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించడం జరిగింది. పాటలు ,ఆటలు, పలు రకాల నూతన నృత్యం తో ఆడిటరియం కేరింతల తో సంతోషా లో నిండి పోయింది.




వేడుకలు చాలా ఘనంగా విద్యార్థులు నిర్వహించడం జరిగింది. కొత్త గా చేరిన విద్యార్థులు లు యూనివర్సిటీ కాలేజీ లో గల పలు సౌకర్యాలు ల్యాబ్ లు ఆయా డిపార్ట్మెంట్ లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం పూర్తి స్థాయి లో కొత్త విద్యార్థులకు పెద్ద స్క్రీన్ మీద చూపించారు. ఈ కారక్రమానికి బోధన భోదనేతరా సిబ్బింది పాలుగొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ వి పార్వతి సి ఆర్ సి చైర్మన్ అదర్యములో జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

నవపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు సీఎం రిలీఫ్ అని చెక్కులను చేవెళ్ల నియోజక వర్గం ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగిందని నవాబుపేట్ మండల ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్ పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే ప్రజలకు అందుబాటులో అన్ని పథకాలను తీసుకొచ్చి ప్రజలను ఎంతో అభివృద్ధిపరిచే విధంగా కార్యక్రమాలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అండగా ప్రతి కార్యక్రమాన్ని తీసుకుపోవడానికి తన శాయశక్తుల కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేద ప్రజలకు అందించడంలో ఎంతో కృషి ఉందని ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ అందిస్తున్న పథకాలు అందే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ పేర్కొన్నారు కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గణపురం ప్రసాద్, కుమ్మరిగూడ మాజీ ఉపసర్పంచ్ న్యాయవాది గోపాలకృష్ణ, యాదగిరి, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు వెంకటేష్, మల్లేశం, రమేష్, భాస్కర్ రెడ్డి, గుంతల తిరుపతిరెడ్డి, చంద్రయ్య, వసంతం,మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు నరసింహారెడ్డి , మాణిక్యం ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పలు సమస్యలపై వినతిపత్రం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్,లింగంపల్లి డివిజన్‌లలో రోడ్లు, డ్రైనేజీ సరిగా లేక అక్రమ కట్టడాల వలన ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని వారి కార్యాలయంలో కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు రోడ్లు వేయకుండా అడ్డుకుంటున్నారని , కొన్ని డివిజన్ల రోడ్లు చాల వరకు పాడైపోయాయని అలాంటి కాలనీలలో రోడ్లు వేయాలని , రోడ్ల పై మరియు ఖాళీ స్థలాల లో అక్రమంగా పుట్టుకొస్తున్న వ్యాపార సము దాయాలను అరికట్టాలని , అలాగే అక్రమంగా అను మతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలు కట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు, జోనల్ కమిషనర్ స్పందిస్తూ తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని, సం బంధిత అధికారులకు



ఆదేశాలు జారీచేయడం జరిగింది., ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏళ్లేష్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, రాజేందర్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రచార యంత్ర కార్యక్రమాలను ముమ్మారంగా నిర్వహించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్. ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన ప్రచార కళా యాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో బంట్వారం, తోర్‌మామిడి,రొంపల్లి (3) గ్రామంలో ప్రజా పాలన విజ యోత్సవాల సందర్భంగా ఈ ప్రజా పాలన విజయోత్సవాల ప్రచార కళా యాత్ర వాహనము ద్వారా విజయోత్సవాలలో భాగంగా జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రతిరోజు 3 మేజర్ గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆటలు, పాటలు కళా ప్రదర్శనల ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, గ్రామల లో విస్తృతంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటా పాటలు, ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. ఈ విజయోత్సవ కళా యాత్రను విజయవం తం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, సాంస్కృతిక సారథి కళ బృందం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైనేజ్ పనుల పరిశీలన



హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23) :

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా డివిజన్ లోని మైత్రి విహార్ కాలనీలో జలమండలి అధికారులతో కలిసి భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించి, కాలనీలో గల సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కాలనీ అధ్యక్షులు వెంకట రామ్ రెడ్డి,సంక్షేమ సంఘం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ,ఏఎస్ మూర్తి ,జలమండలి మేనేజర్ రాజు ,సూపర్వైజర్ బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చుదిద్దుతా: కార్పొరేటర్

### నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్‌లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ భాస్కర్ తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, బస్వరాజ్, కుమారి, సుధారాణి, లక్ష్మి మరియు స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దర ఖాస్తు చేయించి, శనివారం వారికి మంజూరు అయిన 6 చెక్కులు 3,60,000/- నియోజకవర్గ నాయకులతో కలిసి భాదితులకు శేరిలిం గంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి జగదీశ్వర్ గౌడ్ అందజేశారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్ర ఆవిష్కరణ



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములకనూరు అంబేద్కర్ చౌరస్తా లో శనివారం రోజునభారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ నవంబర్ 26న భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 26 మంగళవారం రోజున భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్లతో యాత్ర ఉంటుందని ఇట్టి యాత్ర ఎల్కతుర్తి మండలం నుంచి మొదలుకొని భీమదేవరపల్లి , అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్ మీదుగా హుస్నాబాద్ చేరుకొని అంబేద్కర్ చౌరస్తాలో ముగింపు సభ ఉంటుందని మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజల కోసం అనుగుణంగా ఉన్నప్పటికీ ఈ మధ్య కొందరు మనువాదులు, బూర్జువ నాయకులు రాజ్యాంగంను మారుస్తామని బహిరంగం ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని మరియు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ పేరు మీదుగా విజ్ఞాన కేంద్రాలు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘ పక్షాన డిమాండ్ చేస్తున్నాం .భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజును ప్రపంచ జ్ఞాన దినోత్సవం ప్రకటించారు అంతటి మహామేధావుని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నారు ఆ మహానీయుడి ఆశయాల కోసం అనునిత్యం కొనసాగిస్తూ గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున కమిటీలు వేస్తూ ప్రజలను చైతన్య పరిచేవిధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, రాష్ట్ర కార్యదర్శిలు తోందూరి ఎల్లన్న, కండె సుధాకర్ ,సీనియర్ నాయకులు దేగల సారయ్య, చెప్యాల ప్రభాకర్,ఎదులపురం తిరుపతి, హనుమకొండ జిల్లా కో కన్వీనర్ సాతురి రాజమౌళి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి ,మాట్ల వెంకటస్వామి మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు,ఎల్తురి ప్రేమ్ రాజ్, కోకానినర్ కొమ్ముల రవీందర్, తాళ్లపల్లి మధుకర్, తాడూరి చిరంజీవి, చెంచు రమేష్, మాడుగుల పోచయ్య,వేముల జగదీష్ ,మాడుగుల సంపత్,కండె రమేష్, నల్గొండ మురళి,ఎర్ర కార్తీక్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చెయ్యండి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తి చేసుకుని విజయవంతంగా రెండో సంవత్సరంలోకి ఆడిగిడుగుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈనెల 24వ, తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించటం జరుగుతుందని,ఈ విజయోత్సవాల కార్యక్రమానికి సంబంధిత ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు.ఇందులో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్,తన్నీరు మల్లికార్జున్ లు ఇందులో సభ్యులుగా ఉంటారని,రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పట్టపగలే ఇంటిలో చోరీ



**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 23:**
చండూరు మున్సిపాలిటీలో ఓ ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఎవరో గుర్తు తెలియని దొంగలు చండూరు ఆంజనేయస్వామి గుడి దగ్గరలో ఉన్న మొగుదాల కవిత ఇంట్లోకి శుక్రవారం వెనుక నుండి ప్రవేశించి వారి ఇంట్లో బీరువలో దాచిన లాంగ్ చైన్, చంద్రహారం, నక్లెస్, చైన్, రింగ్ లు, చెవి కమ్మలు, బిస్కెట్ బంగారం మొత్తం కలిపి అందజా (25 తులాలా బంగారం), 50 తులాల వెండి, 70 వేల రూపాయలు నగదు ను దొంగలించారు. చోరీ జరిగే సమయంలో కవిత ఇంట్లో లేదు. దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి శనివారం కవిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్థానిక ఎస్సై వెంకన్న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డేటా ఎంట్రీలో జాగ్రత్త వహించాలి :చండూరు ఆర్డీవో శ్రీదేవి



**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 23:**
సమగ్ర కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేసిన పారాలను ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి సూచించారు. శనివారం గట్టుప్పల మండల తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. మండల స్థాయిలో కంప్యూటర్లు, లాప్ టాప్స్ ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.కుటుంబ వివరాల నమోదును గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. మండల తాహాసిల్దార్ కే. రాములు, జూనియర్ అసిస్టెంట్ నరసింహ, ఆర్ ఐ సురేష్ బాబు, ధరణి ఆపరేటర్ పగిళ్ల సాయి, ప్రశాంత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సేవకు మారుపేరు రాచకొండ శ్రీనివాస్

**వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా రాచకొండ శ్రీనివాస్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు**

**ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ 104 ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్**



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ గా గత సంవత్సరం విశేషమైన సేవలను అందించి, ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్గా ప్రతి కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్ స్వామి పాల్గొని సేవలను అందించారని, రాచకొండ శ్రీనివాస్ సేవలకు మారుపేరని, వారికి అయ్య ప్ప స్వామి ఆశీస్సులు లభించాలని వాసవి క్లబ్ 104ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ అన్నారు. రాచకొండ శ్రీనివాస్ స్వామి దంపతుల 23వ పెళ్లి రోజు సందర్భంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆర్ సిలు, ఐపిసిలు పాల్గొని ఫ్రూట్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాచర్ల కమలాకర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ 104 ఎ సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా నిలిచి, నవరత్నాలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన వాసవి క్లబ్ పిఎస్టిలు, జెడ్ సిలు, ఆర్ సిలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, ఐపిసిలు గుండా శ్రీధర్, బిక్కుమళ్ల కృష్ణ,మిట్టపల్లి రమేష్, మిర్యాల సుధాకర్, జూలకంటి నాగరాజు, తెరటపల్లి సతీష్, దాచేపల్లి సత్యనారాయణ, తల్లాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**విద్యార్థులతో భోజనం చేసిన ఎమ్మెల్యే**

**వసతులపై ఆరా తీసి విద్యార్థులతో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే**

**మెరుగైన భోజనం అందించాలి**

**సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి**

**ప్రిన్సిపాల్ కు సూచించిన ఎమ్మెల్యే**

**బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి**

**మంచి విద్యను కొనసాగించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలి**

**సంతృప్తిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**





**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికల ఉన్నత పాఠశాల వసతి గృహాన్ని శనివారం దేవరకొండ ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రిన్సిపాల్ ను వివరాలు అడిగి విద్యార్థినులతో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని ,పాఠశాలలోని,మౌలిక సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల,నిర్వహణ,సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, సంతృప్తి వ్యక్తం చేశారు.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్నిస్తుందని తెలిపారు.సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సావిత్రి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సింహ గర్జన ఉద్యమానికి గ్రామ కమిటీలు

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు.**





**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం వేపలసింగారం గ్రామంలో శనివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. వేపలసింగారం గ్రామ శాఖ సభ్యులు మాల మహానాడు సంఘం అధ్యక్షుడు కాళ్ల తిరిపీ రాజు,ఉపాధ్యక్షుడు చింతమల్ల వెంకన్న,కార్యదర్శి లక్కమల్ల చిన్నబాబు, సహాయ కార్యదర్శి వడగ సాగర్, కోశాధికారి మండలం రమేష్ లను ఎన్నుకున్నారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.
అనంతరం దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ మలిదశ ఉద్యమం ఎగిసిపడి తెలంగాణ సాధించుకున్న విధంగా మాలలు ఐక్యతతో తమ రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని, మాలలు అంత ఐకమత్యంతో పోరాడాలని,ప్రతి ఒక్కరు సైనికులుగా పోరాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. మాలలు తమ ఆత్మగౌరవం కోసం జోలికి వస్తే ఊరుకోబోమని,ప్రతి గ్రామం నుంచి,ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరు ఉద్యమకారులై ఉద్యమించాలని అన్నారు. అనంతరం డిసెంబర్ 1వ,తేదీన జరిగే మాలల సింహగర్జన పోస్టర్ స్టిక్కర్స్ ఆవిష్కరించి ప్రతి ఒక్క మాల సోదరులలో ఈ కార్యక్రమం చైతన్యం అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గొట్టు ముక్కల రాములు,దాసరి పున్నయ్య,బుల్లెట్ అరుణ్,ఇట్టిమల్ల వినోద్,గొబ్బె రాము,కోల్లపూడి ప్రవీణ్, మాడుగుల దశరథ్, గొట్టిముక్కల అశోక్, కామల్ల ప్రభాకర్,మర్రి సోమయ్య,కామల్ల మరియన్న,కమల ఆనంద్,జడ శ్రీను, కొచ్చర్ల ప్రసాద్,జక్కి లక్ష్మణ్,కొచ్చర్ల నరసయ్య,పిల్లి భాగ్యరాజు,కుందా నరేందర్,లక్కమల రత్నం,పేరం మనోజ్, చింతమల నరేందర్,జడ మహేష్,జంగం భరత్,ఉండిటి అశోక్,బుడిగ కరుణాకర్, మామిడి బిక్షం,ఉండిటి రవి,భారతం చిన్న పిచ్చయ్య,ఒడిగ వీరయ్య,కామల్ల రాజారావు,మెండం పుల్లయ్య,లకమల రాములు,కామల్ల క్రాంతి,ప్రెస్ భారతం, హరికృష్ణ,భారతం శ్రీను,బిఆర్,ఎన్.వేణు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి





**భద్రాచలం నీలగిరి వార్త :**
భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే రు 70 కోట్లు రామాలయం మాడవీదుల అభివృద్ధికి విడుదల చేసిందని మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించిన ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

## బిఆర్ఎస్ మైనార్టీ నాయకుల ప్రత్యేక ప్రార్థనలు



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు శనివారం స్థానిక హజ్రత్ ఖాదర్ షా వలి (పెద్ద దర్గా) లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ ఎమ్మెల్యేరవీంద్ర కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రార్థనలు చేశారు. భవిష్యత్ లో వారు ఉన్నత పదవులు పొంది దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయాలని కొనియాడారు. వారి జన్మదినం సందర్భంగా దర్గా ముతవల్లి ద్వారా ప్రత్యేక దువా చేశారు. అనంతరం అందరికి స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర మైనార్టీ నాయకులు మహ్మద్ జానీ బాబా, మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ నజీర్, మహ్మద్ షహ బాజ్, మహ్మద్ షాదాబ్, మహ్మద్ ముజమ్మిల్, దర్గా ముతవల్లి బర్కతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 100 పడకల ఆసుపత్రి నుంచి 200 పడకల ఆసుపత్రిగా చేయబోతున్న సందర్భంగా నేడు పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా ఆర్డిఓ రమణా రెడ్డి ,తహసీల్దార్ సంతోష్ కిరణ్ తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,ఆర్డీవో రమణా రెడ్డి ,తహసీల్దార్ సంతోష్ కిరణ్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ కార్తీక దీపోత్సవాలు



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతిరోజు దేవాలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు భక్తులు విశేషంగా పాల్గొంటూ ఆకాశదీపం కార్యక్రమంలో దీపా కాంతులను వెలిగించి పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనం జగదీశ్వర్ ,మునిని వెంకన్న విజయలక్ష్మి, మునిని అంజన్, పున్న వెంకటేష్ నేత ఆలయ ప్రధాన అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి- వేణు.



**ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 23**
ముదిగొండ మండలంలోని మేడేపల్లి, కట్టకూరు, ఎడవల్లి తదితర గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఆకస్మికంగా సందర్శించిన మండల వ్యవసాయ అధికారి టి.వేణు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం తగు నాణ్యత,తేమశాతం మరియు ఇతర వ్యర్థాలను తీసివేసి శుభ్రమైన వరి ధాన్యమును కొనుగోలు కేంద్రానికి తీసుకురావలసిందిగా రైతులకు వివరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, రఘు తదితరులు ఉన్నారు.

## వేములవాడ రాజరి రాజేశ్వరుని దర్శించుకున్న వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం కార్తీక మాసం సందర్భంగా వేములవాడలోని రాజరాజేశ్వరి దేవస్థానంలో గుండంలో స్నానం తరం స్వామివారి దర్శించుకొని దీపాలు వెలిగించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమ పవిత్రమైన కార్తిక మాసంలో స్వామివారిని దర్శించుకుని తెలంగాణ రాష్ట్రం కరువు కాటకాలు లేకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడవాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వర్ధన్నపేట నీలగిరి వార్త.

జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే తనిఖీ లో భాగంగా జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడమైనది. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పక్క గా జాగ్రత్త గా నిర్వహించాలని అన్నారు. నవంబర్ 30 లోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించడమైనది. ఈ ఆకస్మిక తనిఖీ లో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, సిపిఓ గోవిందా రాజన్, వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఈడీఎం రాజకుమార్ లు ఉన్నారు.

## మంజూరైన అభివృద్ధి పనులను తనిఖీ చేసిన 21వ కార్పొరేటర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తూర్పు నియోజకవర్గం లోని 21వ డివిజన్ పరిధిలో అభివృద్ధిలో భాగంగా రోడ్లు మంజూరైన రోడ్లను కార్పొరేటర్ ఎండి ఫర్ ఖాన్ పరిశీలించి తగు సూచనలు చేసి అభివృద్ధి పనుల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి విషయంలో ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా నిరంతరము అభివృద్ధి విషయంలో నిబద్ధతతో ముందుకు దూసుకు వెళ్తుందని ఆయన అన్నారు.

## ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కొత్తా అవార్డును అందజేసిన డిజిపి జితేందర్

### ప్రశంసా పత్రాలతో అభినందనలు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 23:

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కొత్తా వెంకటేశ్వరరావు ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్(పిపి) గా ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్(డిఓపి) వై జయంతి, నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిలియా, లా అండ్ ఆర్డర్ ఐజి మహేష్ భగవత్ లతో కలిసి డిజిపి జితేందర్ కొత్తా వెంకటేశ్వరరావుకు ప్రశంస పత్రం, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తాను వారు అభినందించారు. ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా డిజిపి చేతుల మీదుగా అవార్డును ప్రశంసా పత్రాలను అందుకున్న కొత్తా వెంకటేశ్వరరావును పలువురు ప్రముఖులు అభినందించారు. 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామమోహన్ రావు, మాజీ ప్రభుత్వ ప్రాసిక్యూటర్ కృష్ణారావు, న్యాయవాదులు గోవర్ధన్, చంద్రలీల మోహన్, దిలీప్ చౌదరి, జేఏసీ చైర్మన్ తిరుమలరావు, సీనియర్ జర్నలిస్టు, కవి కట్టెకోల చిన నరసయ్య తదితరులు కొత్తాను అభినందించారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి సై

**తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి.**

**తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో వినతి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జె యు) ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్ర మోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ లు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇల్లు ఇల్లా స్థలాల సమస్యలను సైతం పరిష్కరిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు నేతలు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటు న్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొందగలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# మహారాష్ట్ర విజయం మోడీ ఛరిష్మాకు నిదర్శనం

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.**

**వరంగల్ చౌరస్తాలో సంబురాలు.**

**టపాసులు పేల్చి స్వీట్లు పంచిన బీజేపీ నాయకులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న మోడీ నాయకత్వంలోనే దేశ క్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకంతోనే మహారాష్ట్రలో విజయానికి నిదర్శనమని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. మహారాష్ట్ర లో బీజేపీ విజయఢంకా మోగించడంతో గంట రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని మోడీకి ఉన్న పాపులారిటీ ఏ మాత్రం తగ్గలేదన్నారు. మోడీ పాలనలోనే భారత్ అంతర్జాతీయంగా మరింత బలోపేతం అవుతుందని నమ్ముతున్నారని చెప్పారు. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని స్థాపించడంతో షిండే వర్గం వారిని వ్యతిరేకించి భారతీయ జనతా పార్టీతో ప్రభుత్వాన్ని స్థాపించింది. ఇప్పుడు ప్రజలు ఇదే సరైన నిర్ణయం అని బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని భారీ విజయంతో గెలిపిచ్చారని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ వైపు వున్నరని మహారాష్ట్ర ఫలితాలు రుజువు చేసాయి. పేదరికం, అవినీతి, ఉగ్రవాదం వంటి పీడల నుంచి విముక్తి పొందిన నవభారత నిర్మాణం కోసం యజ్ఞం చేస్తున్న భరతమాత ముద్దుబిడ్డ మోడీ అని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని



కుట్రలు చేసినా.. అబండాలు మోపినా ప్రజలు మోసపోలేదన్నారు. బీజేపీకి పట్టం మహారాష్ట్ర రాష్ట్రా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని నీచ రాజకీయాలు మానాలన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పటికైనా ఆయన కండ్లు తెరిచి మోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయకుండా.. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం లో అమలు చేశామని చెప్పిన తెలంగాణా సీఎంకు ప్రజలు కర్రకాల్చి వాతపెట్టరాన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘు నారెడ్డి, మాచర్ల దీన్ దయాల్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ, జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సూరజ్ గౌడ్, పలు డివిజన్ అధ్యక్షులు మరియు పెద్ద ఎత్తున బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొని సంబరాలు చేశారు.

# నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలవుతున్నది అనే తీరు పైన వరంగల్ మండలంలోని మట్టేవాడ, గిర్మాజీ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికతనికి నిర్వహించడమైనది. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా మట్టేవాడ హై స్కూల్, గిర్మాజిపేట హైస్కూల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్స్ బాక్స్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించడమైనది. అందులో ఉన్న కంప్లైంట్స్‌ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి అందులో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం లో ఆహార విషయంలలో సరిగా వండడం లేదని, వచ్చిన కంప్లైంట్స్ ని పరిశీలించి అందుకు గల కారణాలను పరిశీలించవలసిందిగా డిఈఓ జగదీశ్వర్ ను అదేశించడమైనది. ఈ ఆకస్మిక తనిఖీ లో జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలించి పాఠశాలల్లో చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడానికి గమనించి చుట్టు పరిసరాలలో శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను అదేషించడమైనది. పాఠశాల పరిసర ప్రాంతాలలో నీటి ట్యాంక్ లీకేజీని గమనించి లికేజిని అరికట్టుటకు నివేదికలు సమర్పించి నీటి వృదను అరికట్టాలని సూచించారు. పాఠశాల క్లాస్ రూమ్లను పరిశీలించి విద్యార్థులతో వారి భవిష్యత్తు లో మీరేం అవ్వాలనుకుంటున్నారు అనే అంశం పై పిల్లల యొక్క భవిష్యత్తు ఆలోచనల పైన పిల్లలతో సంభాషించారు. పాఠశాలలోని వంటగదిని, వంట సామాగ్రి నిల్వాలు గదిని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ రోజు పిల్లల కోసం తయారు చేసిన మధ్యహ్నం భోజనం ను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో వరంగల్ తాహాసిల్దార్ ఇక్బాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యజమాన్యం వారి వెంట ఉన్నారు.

# ఆధ్యాత్మికతతో విద్యార్థుల్లో మంచి నడవడిక

**భాగవత శ్లోక పారాయణంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించిన.**

**న్యూ రామన్ హై స్కూల్ కరస్పాండెంట్ అశోక్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థుల్లో ఆధ్యాత్మికత పరిజ్ఞానం మంచి నడవడికకు నాంది అవుతుందని, న్యూ రామన్ హై స్కూల్ కరస్పాండెంట్ అశోక్ అన్నారు. భాగవత శ్లోక పారాయణ వరంగల్ కమిటీ ఇటీవల ఏవివి కళాశాలలో నిర్వహించిన భాగవత శ్లోక పారాయణ పోటీలలో విజేతలుగా నిలిచిన 80 ఫీట్ రోడ్డు లోని న్యూ రామన్ హై స్కూల్ విద్యార్థులు వెల్డి వేదాజ్ఞా, కుశాల్, చైతన్య రిషి, త్రిలోచన్, లక్ష్మీచిన్మాయ్, వరుణ్ తేజ్, స్మైలీ,లను శనివారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మికత పై అవగాహన ఉండాలని వీటివల్ల విద్యార్థుల మానసిక స్థితి దృఢంగా తయారు అవుతుందని తద్వారా పిల్లలు చదువుల్లో మరింత రాణిస్తారని అన్నారు. ఆధ్యాత్మికత వల్ల మంచి విషయాలు తెలుస్తాయని ఇతరులతో ఎలా నడుచుకోవాలో పెద్దలను ఎలా గౌరవించాలో పిల్లలకు తెలిసి వస్తుందని అందుకే తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో పాల్గొనీ రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభినందించిన వారిలో ఆయనతో పాటు న్యూ రామన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రేష్మ కౌశిర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి రవిచంద్ర.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించారు. పలు యూట్యూబ్ ఛానెల్స్ లెట్స్ సెలెబ్రేట్ క్రికెట్ పేరుతో ఈ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్ యూసుఫ్ గూడ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈనెల 24వతేదీ ఆదివారం సాయంత్రం 7గంటలకు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్రను సిగ్నేచర్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్, జర్నలిస్టులు అంజలి,వినయ్, ఉపేందర్ లు ఆహ్వానించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎంపీ వద్దిరాజు చేయూత



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన ఖిల్లా వరంగల్ నివాసి విశ్వనాథం కుమారుడు రవీందర్ కు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయమందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఎంపీ రవిచంద్ర శనివారం ఖిల్లా వరంగల్ పెరికవాడకు చెందిన రవీందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు జిల్లాలో ఎంపీ రామ సహాయం పర్యటన

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 23:



ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు ఎంపీ కార్యాలయం శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. తొలుత ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ప్రజలను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటారు. తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న.. ఆర్యవైశ్య, కుమ్మర, బంజారాల మన సమారాధన వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం మధిరలో జరిగే రెడ్డివారి సంఘం వనభోజనాల కార్యక్రమానికి హాజరవుతారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం వారి దార్మిక కార్యక్రమాలు



శనివారం స్థానిక ఉప్పరపల్లి గ్రామం శివాలయం లో కార్తీక మాసం పురస్కరించుకొని హిందూ ధర్మ ప్రచారం పరిషత్తు తిరుమల తిరుపతి దేవస్థానములు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమం నవంబర్ 26వ తారీకు నుండి 30 వ తారీఖు వరకు 5 రోజులు ఉప్పరపల్లి గ్రామ శివాలయంలో ప్రవచనం రామాయణం, మహాభారతం, భగవద్గీత నుండి కార్యక్రమం పై ఉపన్యాసాలు, అట్టి గ్రామ భజన మండలి వారిచే భజన పాటలు గ్రామస్తులతో భజన పారాయణంలు చేయి%శీ%చడం జరుగుతుంది, ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు, ఆలయ అర్చకులు సోనేశ్వర శర్మ, ప్రవచనం కర్త దాస్యం. రంగనాథ స్వామి పాల్గొని ఒక ప్రకటనలో తెలిపారు..ఇట్టి ఆధ్యాత్మక కార్యక్రమంనకు గ్రామస్థులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయ ప్రార్ధన.

# విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఇండియన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో స్కూలు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు . రాజంపేట మండలంలోని తలమడ్ల ప్రాథమిక పాఠశాల ఏం పి పి ఎస్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లతో పాటు 8నోట్ బుక్స్ డ్రాయింగ్ బుక్ ,జామెటరీ బాక్స్ ,కలర్ పెన్సిల్స్ ,స్లీట్ 6పెన్నులు మొదలగునవి ఒక సంవత్సరమునకు సరిపడ మెటీరియల్ డొనేట్ చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను అందించిన ఇండియన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవో సంస్థ ప్రతినిధులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిఎఫ్ ప్రతినిధులు సంజయ్, రమ , రాజేష్, ,నాగరాజు మరియు ఎంఈఓ పూర్ణచందర్ , కాంప్లెక్స్ హెచ్ఎం ఈశ్వర్, పాఠశాల సిబ్బంది హెచ్ఎం రమేష్ కుమార్ , కవిత , గంగమోహన్, దుర్గాప్రసాద్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో మున్సిపల్ కార్మిక నాయకులు వారి సమస్యలపై సమావేశం నిర్వహణ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మికుల సమస్యల పైన సమావేశం నిర్వహించిన ఏఐటీయూసీ అనుబంధ సంఘం కామారెడ్డి మున్సిపల్ కార్మిక నాయకులు వారి సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వివెల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ కార్మికులు వాటర్ వర్క్స్ శానిటేషన్ వర్కర్లకు మూడు నెలలుగా వేతనాలు లేవని అదేవిధంగా ఏరియర్స్ కూడా ఇవ్వడం లేదని కార్మికులకు మూడు రెండు నెలలు అవుతున్న వేతనాలు లేక కిరాయి ఇంట్లో ఉన్నటువంటి కార్మికులు ఇంటి అద్దె కట్టలేక పెరిగిన ధరలకు అనుగుణంగా సర్కులకు తెచ్చుకోలేక స్కూల్ పిల్లల ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందుల పాలు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అట్లాగే 60వ జీవోను అమలు చేయాలని సుప్రీంకోర్టు ప్రకారం 21 ఇవ్వాలని డాటా ఎంట్రీలకు కూడా పనిచేస్తున్న మున్సిపల్ లో వారికి కూడా కనీస వేతనం 18000 ఇవ్వాలని శానిటేషన్ వర్కర్స్ కూడా కనీస వేతనం ఇవ్వాలని ఆయన నూతన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వేతనాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు అధికారం పార్టీ నైతిక బాధ్యత అని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం 60 జీవోను వెంటనే అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ప్రతి కార్మికునికి వర్తింపజేయాలని పెండింగ్లో ఉన్నటువంటి ఏరియర్స్ ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివెల్ నరసింహారెడ్డి రాష్ట్ర ఏఐటీయూసీ సీనియర్ నాయకులు,ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, కామారెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణ్, వి.రాజ్ రెడ్డి, ఆర్. లక్ష్మణ్, ఎల్.సుదర్శన్, టి. రవి, భూపాల్ రెడ్డి, ఈ.రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రసన్న హరికృష్ణ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రులు అందరికీ నమస్కారాలతో నేను మీ ప్రసన్న హరికృష్ణ, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో ఉండబోతున్నాను. ఎన్నికల ప్రచారంలో భాగంగా మీ అందరితో నా ఆలోచనలను పంచుకోవడానికి ఒక ఆత్మీయ సమ్మేళనము ను నేడు ఆదివారం(24) జగిత్యాల లోని పొన్నాల గార్డెన్స్ లో ఏర్పాటు చేయడమైనది. కావున మీరందరూ హాజరవ్వాలని,అందరూ మన మిత్రులను కూడా తీసుకొని రావాలని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. అలాగే జగిత్యాల చుట్టుపక్కల మండలాల లోని మీ మిత్రులకు తెలియజేయగలరని ప్రసన్న హరికృష్ణ మనవి చేస్తున్నారు.

# కబ్జాదారుల కోరల్లో దౌర్జన్యంగా రోడ్డు కబ్జా

**కాలనీవాసులకు రైతులకు ఇబ్బందులు**

**లింగాపూర్ శివారులో 137 సర్వేనెంబర్ ప్రక్కన రోడ్డు అక్రమణ**











కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులకు అటువైపు వ్యవసాయ భూములు ఉన్న రైతులకు ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కబ్జా చేసి రైతులకు కాలనివాసులకు చుట్టూ నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులోగల 137,138 సర్వే నంబర్లలో ఆనుకొని ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కొందరు వ్యక్తులు ఆక్రమించి పెన్సింగ్ చేసి చుట్టూ సిమెంటు స్తంభాలు పాతి ఇనుప కంచను ఇటీవల ఏర్పాటు చేశారు. లింగాపూర్ గ్రామానికి చెందిన పుదీనా నర్సారెడ్డి తో పాటు మరికొంతమంది గత నెల 26న దౌర్జన్యంగా రోడ్డును అక్రమించి ఫెన్సింగ్ చేశారు. దీని ప్రక్కనే ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 137,138 భూయజమానులు ఈ మేరకు కామారెడ్డి తహసిల్దార్ కు దేవునిపల్లి పోలీసులకు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.దౌర్జన్యంగా తమ వెంచర్ పక్కనే ఉన్న రోడ్డును ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. కబ్జా చేసిన రోడ్డులోని ప్రతిరోజు మధ్యాహ్నం సాయంత్రం పూట అసాంఘిక కార్యక్రమాలు మద్యం సేవిస్తూ నానా హంగామా సృష్టించడంతో పక్కనే ఉన్న ఇండ్లవారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తాగిన మైకంలో ఇష్టమొచ్చినట్లు బూతు మాటలు మాట్లాడుతూ హంగామా చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా రోజు ఇదే తతంగం కొనసాగుతుంది. అటువైపు వెళ్లే రైతులకు కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డును ఆక్రమించడంతో పాటు అల్లరి మూకలుగా ఏర్పడి మద్యం సేవిస్తూ అడ్డగా మార్చుకొని ఇష్టానుసారంగా వ్యవహరించడం తో పాటు రోడ్డుపైనే కుర్చీలు వేసుకొని దర్జాగా కూర్చొని మద్యం సేవించడం తో కాలనీవాసులు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. సుమారుగా కిలోమీటర్ రోడ్డును ఆక్రమించి ఇరువైపులా రాకపోకలకు సాగించకుండా రాళ్ళను అడ్డంగా వేసి ఇనుప కంచ ను ఏర్పాటు చేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోపాటు అటువైపు వెళ్లే ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. వీరిపై రెవెన్యూ పోలీస్ మున్సిపల్ శాఖల అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోకపోకపోవడంతో కాలనీవాసులకు అధికారులు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.యధావిధిగా రోడ్డు ఉండే విధంగా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గతంలో కూడా ఈ ప్రాంతంలో ఆకతాయిలా ఆగడాలు లింగాపూర్ గ్రామ శివారులోని సర్వే137,138,139 లోగల 7 ఎకరాల 15 గంటలకు ఫెన్సింగ్ చేసే సమయంలో ఇదే గ్రామానికి చెందిన కొంతమంది అడ్డుకోవడంతో భూయజమానులు జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ల్యాండ్ సర్వే అధికారులు వచ్చి సర్వే నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య ఈ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం క్రితం ఈ ఘర్షణ చోటుచేసుకుంది. భూ యజమానులకు సర్వ హక్కులు ఉన్నప్పటికీ లింగాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది ఆకతాయిలు ఈ ప్రాంతంలో తమ భూమి ఉందని ఎలాంటి ఆధారాలు లేకుండా వచ్చి గొడవలకు దిగడంతో జిల్లా యంత్రాంగం సర్వే నిర్వహించి ఆకతాయిలది ఎలాంటి భూములు లేవని అధికారులు నిర్ధారించారు. అప్పటినుండి భూ యజమానులు ఆ భూమిలోనే ఉంటూ ఆధీనంలో ఉంచుకున్నారు. మళ్లీ గత నెల 26న పుదీనా నర్సారెడ్డి తో పాటు మరికొంతమంది వచ్చి ఈ సర్వే నెంబర్ పక్కనే ఉన్న రోడ్డుని దర్జాగా కబ్జా చేసి తమకు ఈ ప్రాంతంలో భూములు ఉన్నాయంటూ లేనిపోని హంగామా సృష్టిస్తున్నారు. దీనిపై ఇప్పటికే అధికార యంత్రం ఆధారాలతో భూయజమానుల హక్కు పత్రాలను పరిశీలించారు. కామారెడ్డి నిజాంసాగర్ ప్రధాన రహదారి పక్కన ఉండడంతో ఈ భూమికి డిమాండ్ ఉంది. లేనిపోని ఆరోపణలు సృష్టిస్తు ఇబ్బందులు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఈ భూమి వివాధాన్ని పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# కార్మికులకు మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్న కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్

**- కార్మికుల కష్టాలలో పాలుపంచుకుంటున్న చైర్పర్సన్**

**- మున్సిపల్ కార్మికుల సంఘం (సిఐటియు ) రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ తన జన్మదిన వేడుకలను శనివారం మున్సిపల్ కార్మికుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను కార్మికుల మధ్య కార్మికులతో పాటు కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని తాను కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్క కార్మికులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కార్మికులకు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మిక సంఘం ( సిఐటియు ) రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు మాట్లాడుతూ ప్రస్తుత చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఈమధ్య కాలంలో సానిటేషన్ లో విధులు నిర్వహిస్తున్న బిక్షపతి అనే కార్మికునికి కంటికి గాయం గాక చైర్పర్సన్ దగ్గరుండి కార్మికుని హైదరాబాద్ తీసుకెళ్లి ఎల్వీఆర్ ఆసుపత్రిలో చికిత్స చేయించడం, ఆర్థిక సాయం అందించడం కార్మికులు మరవలేకపోతున్నారన్నారు.

ప్రస్తుతం మాకు మున్సిపల్ నుండి ఇచ్చే బట్టలు గాని సబ్బులు ఇంకా ఇతరత్ర వస్తువులు నాణ్యమైనవి ఇప్పించేందుకు ఆమె కృషి చేస్తున్నారని, కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చినా ఆమె వెంటనే స్పందించి మా వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తూ ఆర్థిక సహాయాన్ని సైతం అందిస్తూ మమ్మల్ని తమ కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారు అన్నారు. పేదల ప్రజల (కార్మికుల ) కోసం కష్టపడుతూ పేద ప్రజల మధ్య ఉండే ఇలాంటి నాయకురాలు ముందు ముందు మరిన్ని పదవులు పొంది పేదలకు సాయం చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అనుష ప్రసన్న, పాత శివ కృష్ణమూర్తి,పంపరి లతా శ్రీనివాస్, లడ్డు మొయినుద్దీన్, సలీం, అంజద్, మున్సిపల్ కార్మిక నాయకులు ప్రభు, ప్రభాకర్ మున్సిపల్ కార్మికుల పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుగోడలా నిలుస్తున్న ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,అన్ని వసతులు ఉన్న కామారెడ్డి నియోజకవర్గానికి రావలసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఈరోజు జుక్కల్ కి తరలి వెళ్ళిపోయింది.

రాష్ట్రంలో 13 నర్సింగ్ కాలేజీలు రాగా కామారెడ్డికి నీ వైఖరి వల్ల రాలేదు.ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎంతో కష్టపడి కామారెడ్డి అభివృద్ధికి నిధులు తీసుకువస్తే దానిపై కూడా విజిలెన్స్ వారికి ఫిర్యాదులు చేసి తెచ్చిన అభివృద్ధి పనులను అడ్డుకోవడం చేస్తున్నావ్.నిజామాబాద్ ఆర్మూర్లో గెలిచిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలతో కలిసి అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నారు.

ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించినా అని. నీ మొనార్కిజం నీ సైకో శాడిస్ట్ చేష్టల వల్ల, కామారెడ్డి నియోజకవర్గం ప్రభుత్వ అధికారులు కూడా విసిగి వేసారి ట్రాన్స్ఫర్ చేయించు కుంటున్నారు. సెలవులపై వెళ్ళిపోతున్నారు దీంతో కొత్తగా ఎవరైన అధికారులు రావడానికి కూడా జంకుతున్నారు. టీవీ ఇంటర్వ్యూలలో మైకులు పట్టుకుని అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం అని ఉపన్యాసం దంచే నీవు, డిగ్రీ కాలేజీ భూములలో అవినీతిచేసి అన్యక్రాంతం చేశావు. అరోరా కాలేజీ వారికి అప్పనంగా 26 ఎకరాలు అందించావు దానిపై వారు 17 కోట్ల అప్పు చేశారు వాళ్లు దోచింది ఎంత నీకు ఇచ్చింది ఎంత?నీకు దమ్ముంటే కాలేజీ భూముల అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమేనా నిన్ను గెలిపించిన కామారెడ్డి ప్రజలు ఈరోజు బాధపడుతున్నారు రేవంత్ రెడ్డి ని గెలిపించుకుంటే రాష్ట్రంలోనే కామారెడ్డి అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంటుండే అని



వాపోతున్నారు.

కామారెడ్డి ప్రజలు ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎంపీ ఎన్నికల్లో బిజెపికి ఆధిక్యం ఇచ్చారు.విద్యాసంస్థలు, సాగునీరు, తాగునీరు,ఇండస్ట్రీలు, ప్రాజెక్టులు కామారెడ్డికి రావాలంటే ముఖ్యమంత్రి అత్యంత సన్నిహితులు మన ప్రియతమ నాయకుడు షబ్బీర్ అలీ ద్వారానే సాధ్యం. కామారెడ్డి మేధావులారా విద్యార్థులారా నాయకులారా ప్రజలారా ఇప్పటికైనా ఆలోచించండి ఈరోజు ప్రోటోకాల్ కావాలా? అభివృద్ధి కావాలా? స్థానిక ఎన్నికల్లో మా సత్తా ఏంటో చాటుతాం.మీ సొంత నిధులతో చేస్తానన్న అభివృద్ధి ప్రజలే నిన్ను నిలదీసి గ్రామంలో రాకుండా అడ్డుకునే రోజులు దగ్గరపడ్డాయి.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్ర కాంత్ రెడ్డి. పండ్లరాజు. భీమ్ రెడ్డి. కారంగుల అశోక్ రెడ్డి. గాల్ రెడ్డి. మోహన్ రెడ్డి. గోనె శ్రీనివాస్. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు. గూడెం శ్రీనివాస్ రెడ్డి. యాదవ రెడ్డి. నాసిలాల్ నాయక్. గుడుగులశ్రీనివాస్. సుతారి రమేష్ . పల్లె రమేష్ గౌడ్ అనంతరెడ్డి. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. కౌన్సిలర్ సలీం. అంజద్. పాత శివ కృష్ణమూర్తి. జూలూరి సుధాకర్. సుదర్శన్. తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా కొల్లూరి శ్రీనివాస్ ప్రవీణ్ బూర్ల సందీప్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొల్లూరి శ్రీనివాస్ దెబ్బేటి ప్రవీణ్ బూర్ల సందీప్ లను నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుస్సా దశరథం మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథంకు సభ్యులకు కొల్లూరి శ్రీనివాస్ దెబ్బేటి ప్రవీణ్ బూర్ల సందీప్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న సేవలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామిని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సభ్యులు దర్శించుకున్నారు. దర్శనమనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఆలయ సూపరిండెంట్ వరి నరసయ్య స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి లడ్డు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై అవగాహన కల్పించడమే కాక, మద్దతు ధర తదితర విషయాలపై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వారన్నారు పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు . ఆలయ అధికారులు దేవేందర్ సిబ్బంది ఉన్నారు.



